తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
మంగళవారం 14 జూలై 2026
పేజీలు : 8

# ఎల్‌నినో తో అన్నదాతలలో ఆందోళన

○అడుగంటుతున్న భూగర్భ జలాలు
○ఎండిపోతున్న పొలాలు
○మాడిపోతున్న పత్తి మొలకలు



**యాదాద్రి, కరస్పాండెంట్ జూలై 13 (జనంసాక్షి)**
పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడు ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడుతాయి. దీంతో నైరుతి రుతుపవనాలు బలహీనపడి వర్షాలు సరిగా పడకపోవడంతో వర్షపాతం తగ్గిపోతుంది. యాదాద్రి జిల్లాలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు నామమాత్రంగానే కురిసాయి. దీనికి తోడు ఎల్‌నినో ప్రభావం కారణంగా ఉష్ణోగ్రతలు ఏప్రిల్ నెలలో ఉండే విధంగా వేడి గాలులు ఎండలు మండుతున్నాయి. దీంతో చెరువులు, కుంటలు క్రమక్రమంగా నీటిమట్టం తగ్గుతూ ఎండిపోయే దిశగా ప్రయాణిస్తున్నాయి. వర్షాలు కురియకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి బావులు, బోర్లు ఎండిపోతున్నాయి. దీంతో చెరువులు, బావులు, బోర్లు క్రింద సాగు చేసే పొలాలకు నీరు అందక కొన్ని చోట్ల నారు మడులు మరికొన్ని చోట్ల నాటు వేసిన పొలాలు క్రమక్రమంగా ఎండిపోతున్నాయి. అదేవిధంగా వర్షం పై ఆధారపడి సాగు చేసే పత్తి పంటలకు వర్షాలు లేక మొలకెత్తిన పత్తి మొలకలు ఎండవేడికి, వేడి గాలులకు తలలు వాల్చి మాడిపోతున్నాయి. యాదాద్రి జిల్లాలో ప్రవహించే జీవనదిగా పేరు ఉన్న మూసిలో కూడా నీరు తగ్గిపోయి రాళ్లు తేలి కనిపిస్తున్నాయి. అదేవిధంగా భీమ లింగం కాలువ కూడా నీటి ప్రవాహం లేక కొన్ని ప్రాంతాల్లో ఎండిపోయి కనిపిస్తుంది. ఎల్‌నినో ప్రభావంతో కరువు చాయలు కనిపిస్తుండడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం నీరు తక్కువగా ఉపయోగపడే పంటలను సాగు చేసుకోవాలని సూచిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో రైతులు వాటిని పట్టించుకోకపోవడంతో పోసిన నారు వేసిన నాట్లు విత్తిన పత్తి గింజలు మొలకెత్తిన ప్రతి మొలకలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడి రైతులు వేలాది రూపాయలు నష్టపోయే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు తక్కువ నీటి వినియోగం పంటలు సాగు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.



## సింగరేణిని బంగారు బాతుగా చేసి

# కాంగ్రెస్, బీఆర్ఎస్ దోపిడీ చేశాయి

❑ కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి
❑ తాడిచర్ల-2 బ్లాకు కేటాయింపు మోడీ ప్రభుత్వ ప్రేమకు నిదర్శనం




**కొత్తగూడెం సింగరేణి జనంసాక్షి :**
మాజీ ప్రధాని మన్ మోహన్ సింగ్ నాయకత్వంలోని కాంగ్రెస్ హయాంలో పెద్ద ఎత్తున బొగ్గు కుంభకోణం జరిగిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆరోపించారు. సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో జరిగిన సింగరేణి భరోసా యాత్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.సింగరేణి కష్టాలను తీర్చేందుకు వేలం లేకుండా తాడిచర్ల-2 బొగ్గు బ్లాకును ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రేమతో కేటాయించిందని ఆయన అన్నారు. సింగరేణి దుస్థితికి బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని విమర్శించారు. ఇతర కంపెనీలు బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొని బ్లాకులు తెచ్చుకున్నాయని, కానీ సింగరేణిని మాత్రం పట్టించుకోలేదని చెప్పారు.సింగరేణిని అడ్డుపెట్టుకుని పార్టీ ప్రయోజనం కోసం ఓటు బ్యాంకుగా చూసి, గత పదేళ్ల పాటు సంస్థను నాశనం చేశారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను తెలంగాణ బిడ్డగా ప్రధాని మోడీ దృష్టికి సింగరేణి సమస్యలను తీసుకెళ్లి తాడిచర్ల-2 బ్లాకు కేటాయింపులో కృషి చేశానని, ఈ గడ్డ నుంచి ప్రధానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.సింగరేణిని బంగారు బాతు గుడ్డుగా చేసి కాంగ్రెస్, బీఆర్ఎస్ దోపిడీ చేశాయని ఆరోపించారు. "అప్పుడు సింగరేణి నిధులు సిద్దిపేటకు, ఇప్పుడు కొడంగల్‌కు వెళ్తున్నాయి. సింగరేణితో ఫుట్‌బాల్ ఆడారు" అని విమర్శించారు.సింగరేణిలో 49 శాతం కేంద్ర వాటా ఉన్నా ఎన్నడూ కేంద్రాన్ని భాగస్వామిగా చేయలేదన్నారు. గతంలో సింగరేణి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వాజ్‌పేయి నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వమే ఆదుకుందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి రావాల్సిన బకాయిలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందరావు , మహబూబ్ నగర్ ఎంపీ అరుణ, బీజేపీ ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు, పార్టీ అనుబంధ నాయకులు, జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే

# పరిశీలించి పరిష్కరించాలి

### కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి, కరస్పాండెంట్ జూలై 13 (జనంసాక్షి)**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి, వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 113 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 56, హౌసింగ్ 10, మున్సిపాలిటీ 7, సర్వే ల్యాండ్ 5, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 4, సంక్షేమ శాఖ 4,జిల్లా పరిషత్ 4, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు 3, విద్యాశాఖ 3,వైద్య ఆరోగ్య శాఖ 3, వ్యవసాయ 2, ఉపాధి కల్పన 2, పంచాయతీ 2, సమాచార శాఖ, ఇరిగేషన్, ట్రాన్స్పోర్ట్, పశు సంవర్ధక శాఖ, ఫుడ్ సేఫ్టీ, ఫిషరీస్, కోపరేటివ్, అటవీ శాఖలకు మిగతా 32లో

## ఆరు నెలల్లో 2 కోట్ల 24 లక్షల విలువ చేసే

# 450 కేజీల గంజాయి స్వాధీనం

○55 కేసులు నమోదు..123 మంది అరెస్ట్
○యువత భవిష్యత్తును కాపాడేందుకు మాదకద్రవ్యాల విక్రయాలపై ప్రత్యేక దృష్టి
○సరిహద్దు రవాణా మార్గాలపై నిఘా, హైవేలపై నిరంతర వాహన తనిఖీలు
○పోలీస్ కమిషనర్ సునీల్ దత్..




**ఖమ్మం కార్పొరేషన్, జులై 13 (జనంసాక్షి)**
యువత భవిష్యత్తును కాపాడేందుకు గంజాయి రవాణా, మాదకద్రవ్యాల విక్రయాలపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.జిల్లావ్యాప్తంగా సరిహద్దు రవాణా మార్గాలపై నిఘా పెంచి, హైవేలపై నిరంతర వాహన తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ రవాణా ముఠాలను అరెస్ట్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.గంజాయి రవాణా మార్గాలపై టాస్క్ ఫోర్స్,ఈగల్ ఫోర్స్, స్థానిక పోలీసుల సమన్వయం తో ముందస్తు సమాచారం కోసం సీక్రెట్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గడచిన ఆరు నెల్లోనే 55 కేసుల్లో 2 కోట్ల 24 లక్షల విలువ చేసే 450 కేజీల గంజాయి స్వాధీనం చేసుకొని 123 మంది అరెస్ట్ చేయడం జరిగిందని, వివరించారు. మిగతా 2లో

# అయోధ్య రామమందిరం నిధుల వ్యవహారంపై సీబీఐ విచారణ జరపాలి

**○ భద్రాచలంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు మౌనదీక్ష..**

**○ సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు..**



**భద్రాచలం జూలై 13 (జనంసాక్షి)**
అయోధ్య శ్రీరామ మందిరంలో నిధుల దుర్వినియోగం, అవినీతి ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు సోమవారం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం సమీపంలో మౌనదీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వి. హనుమంతరావు మాట్లాడుతూ అయోధ్య శ్రీరామ మందిరంలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలు, నిధుల దుర్వినియోగంపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)తో పాటు సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కోట్లాది మంది హిందువుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన రామమందిరంలో అవినీతి ఆరోపణలు రావడం అత్యంత విచారకరమన్నారు.
మూడు నెలల పాటు నిధుల దుర్వినియోగం జరిగినా బాధ్యులు గుర్తించకపోవడం అనుమానాలకు తావిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఘటన వెలుగులోకి వచ్చిన తర్వాత కూడా ఉన్నతస్థాయి విచారణకు బదులుగా కింది స్థాయి సిబ్బందిపై మాత్రమే చర్యలు తీసుకోవడం సరైన విధానం కాదన్నారు. ఈ వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సీబీఐతో పాటు సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో విచారణ అవసరమని ఆయన అభిప్రాయ పడ్డారు. అంతకుముందు వి. హనుమంత రావు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయ ఈవో కే దామోదర్ రావు ఆలయ మర్యాదలతో వి హనుమంతరావుకు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, ఉపసర్పంచ్ రత్నం కవిత, వార్డు సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఆరు నెలల్లో 2 కోట్ల 24 లక్షల విలువ చేసే

# 450 కేజీల గంజాయి స్వాధీనం

అదేవిదంగా గంజాయి రవాణా చేసే 20 మందిని విక్రయించే 60 మందిని, గంజాయి వినియోగించే 70 మంది పైన కూడా చట్టపరనైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గంజాయి నిర్మూలనకు పోలీసు శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలతో గంజాయి మూలాలు పసిగట్టి వాటిని ఆదిలోనే తుంచేసేలా ముందుకెళ్తున్నదని అన్నారు. క్షేత్రస్థాయిలో దాడులు చేస్తూ అనుమానం వచ్చిన వారిని విచారిస్తూ గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేసేలా ఈ బృందం పనిచేస్తున్నాయని, ఇప్పటికే గంజాయి రవాణా ఎక్కడి నుంచి జరుగుతుందో ప్రాథమికంగా గుర్తించిందని, గంజాయి రవాణా ముఠా మూలాలను కనుగొని శాశ్వతంగా గంజాయి నిర్మూలిస్తామని అన్నారు. ముఖ్యంగా యువత కదలికలపై కన్నేసి ఉంచాలని, చెడు వ్యసనాల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులపై ఉందన్నారు. గంజాయి రవాణా, విక్రయాలు, సాగు చేస్తున్న వారి సమాచారం తెలిస్తే సమాచారం ఇవ్వాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు అందరూ కలిసి రావాలన్నారు. గంజాయి విక్రయించే వారిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నామని, గంజాయి రవాణాకు పాల్పడే వారిపై పీడీ యాక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి తీసుకునే వారు నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందని, వాటిని నియంత్రించేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోలీసు అధికారులు గ్రామాలను సందర్శించి ప్రజలతో సత్సంబంధాలు పెంచుకోవాలన్నారు. జిల్లా పోలీసు శాఖ గంజాయి అక్రమ రవాణా, వాడకం వంటి వాటిని సమూలంగా నిర్మూలించేందుకు పక్కా సమాచారంతో సీక్రెట్ దాడులకు దిగుతున్నారాని తెలిపారు. గంజాయి సప్లై దారులు గంజాయికి అలవాటు పడిన యువత, పిల్లలకు దొంగచాటుగా సప్లై చెస్తున్న వారిని గుర్తించెందుకు ప్రత్యేక పోలీసులు సివిల్ డ్రెస్ తిరుగుతూ గంజాయి నిల్వలు పట్టుకునేందుకు ప్లాన్ చేస్తున్నారు. ముఖ్యంగా లాడ్జిలు, బస్టాండ్లు, కాలేజీలు, లైబ్రరీలు తదితర వాటిపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు.



# బంధగిరినగరంలో ఫారెస్ట్ అధికారులకు, పోడు రైతులకు మధ్య వాగ్వాదం

**పినపాక, జూలై 13(జనంసాక్షి):**
పినపాక మండలం బోటిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని బంధగిరినగరం గ్రామంలో సోమవారం అటవీ శాఖ అధికారులకు, పోడు సాగు రైతులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పోడు భూముల విషయంలో ఇరువర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొన్నట్లు స్థానికులు తెలిపారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉండగా, అటవీ శాఖ జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించాల్సి ఉంది.

# కల్లూరు మున్సిపాలిటీలో ఘనంగా 'మిషన్ శుభ్రత' ప్రారంభం

**○'క్లీన్ కల్లూరు' లక్ష్యంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు**

**○మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్**

**కల్లూరు, జూలై 13(జనంసాక్షి)**
కల్లూరు మున్సిపాలిటీలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మిషన్ శుభ్రత' కార్యక్రమాన్ని కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయం నందు సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, కమిషనర్ సాయి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లతో కలిసి పారిశుద్ధ్య నివారణకు సంబంధించి కార్మికులకు చీపుర్లు, పారలు, గునపాలు, ఇతర పనిముట్లను పంపిణీ చేయడం జరిగింది.
అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, శానిటరీ కార్మికులతో కలిసి 'క్యాచ్ ది రైన్' ప్రతిజ్ఞ నిర్వహించారు. వర్షపు నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతిజ్ఞ చేశారు.
తదుపరి మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు నందు కార్యక్రమాన్నిప్రారంభించారు. శానిటరీ కార్మికులందరూ ఒకే వార్డులో సమిష్టిగా పాల్గొని 'మాస్ గ్యాంగ్ వర్క్' ద్వారా రహదారులు, కాలువలు, కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు, చెత్త పేరుకుపోయిన ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ "స్వచ్ఛతే లక్ష్యం" శుభ్రతే మార్గం" అనే నినాదంతో కల్లూరు మున్సిపాలిటీ మిషన్ శుభ్రత కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పట్టణ పరిశుభ్రతలో శానిటరీ కార్మికుల సేవలు ఎంతో గొప్పవని, వారి అంకితభావంతోనే పరిశుభ్రమైన పట్టణ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు మిషన్ శుభ్రతలో భాగంగా ప్రతి శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు, కాలువల శుభ్రపరిచే పనులు, రోడ్ల స్వీపింగ్, చెత్త తొలగింపు, మొక్కల సంరక్షణ, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి కౌన్సిలర్లు లక్కినేని రఘు , జిల్లెల్ల స్వాతి , బీరెల్లి మాధవరావు , దాసరి సుధారాణి భుక్య రాంబాయ్ , బానోత్ మారోని , కళ్యాణపు నవ్య , పెద్దబోయిన లక్ష్మీ నరసింహారావు , కిష్టంశెట్టి లక్ష్మి , మహమ్మద్ ఇస్మాయిల్ , దార్ల చిన్నలక్ష్మి యాసా నాగమణి శ్రీకాంత్ , ఉబ్బన రాంబాబు కనపర్తి శ్యామల , పెదకంటి కృష్ణయ్య , ఖమ్మంపాటి రాధ , గుండ్ల పుల్లారావు మున్సిపల్ అధికారులు మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు కార్యాలయ సిబ్బంది, శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.







# సహకార సంఘాలను కాపాడుకోవాలి..

### జనంపల్లి అధ్యక్షుడు సంగిశెట్టి సుదర్శన్


ప్రమాణ స్వీకారం చేసిన సిల్క్, చేనేత సహకార సంఘం కార్యవర్గం

**రామన్నపేట, జూలై13 (జనంసాక్షి):**
చేనేత సహకార సంఘాలు ఉంటేనే కార్మికులకు మేలు జరుగుతుందని, సహకార సంఘాలను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి చేనేత వృత్తిదారులపై ఉందని శ్రీ మార్కండేయ సిల్క్ చేనేత సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం జనంపల్లి అధ్యక్షులు సంగిశెట్టి సుదర్శన్ అన్నారు. మండలంలోని జనంపల్లి చేనేత సహకార సంఘంలో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా సంగిశెట్టి సుదర్శన్, ఉపాధ్యక్షులుగా సంగిశెట్టి విజయలక్ష్మి, కార్యదర్శిగా వనం శంకర్ కోశాధికారిగా పున్న శ్రీధర్ డైరెక్టర్గా కర్ణాటక రమేష్, కైరంకొండ బిక్షం, సంగిశెట్టి గణేష్, సంగిశెట్టి కళమ్మ, సూరపల్లి మహాలక్ష్మి లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బండ సరోజ అంజిరెడ్డి, చేనేత వృత్తిదారులు, కార్మికులు నూతన కార్యవర్గాన్ని సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

# పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలి

- ఫారెస్ట్ దాడులు నిలిపివేయాలని ఐటీడీఏ పీఓకు వినతిపత్రం
- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నేతల డిమాండ్



**భద్రాచలం జూలై 13 (జనంసాక్షి)**

పోడు భూములను సాగు చేస్తున్న రైతులకు వెంటనే పట్టాలు మంజూరు చేసి, అటవీ శాఖ అధికారుల దాడులను నిలిపివేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ, అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు కెచ్చెల రంగారెడ్డి మాట్లాడుతూ, గత మూడు దశాబ్దాలుగా గిరిజనులు, వలస ఆదివాసీలు, ఇతర పేదలు సాగు చేస్తున్న పోడు భూములకు ఇప్పటికీ పూర్తిస్థాయిలో పట్టాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాలు లేని పరిస్థితిని ఆసరాగా చేసుకుని అటవీ అధికారులు భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పోడు సాగుదారులపై అటవీ శాఖ అధికారులు దాడులు చేసి అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని, గతంలో నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ములకలపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట, దుమ్ముగూడెం మండలాల్లోని పలు గ్రామాల్లో సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూముల్లో బలవంతంగా ప్లాంటేషన్లు ఏర్పాటు చేస్తూ రైతులను భూముల నుంచి వెళ్లగొడుతున్నారని ఆరోపించారు. అలాగే జిల్లాలోని అనేక ప్రాంతాల్లో సర్వేలు నిర్వహించి పట్టాలు లేవనే కారణంతో భూములను స్వాధీనం చేసుకుంటున్నారని, దీనిని అడ్డుకునే రైతులపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో పోడు భూములకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా ఆ హామీని అమలు చేయలేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పోడు సాగుదారులకు పట్టాలు మంజూరు చేసి, అటవీ శాఖ దాడులను పూర్తిగా నిలిపివేయాలని, లేకపోతే జిల్లావ్యాప్తంగా పోడు రైతులను ఐక్యం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం, అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము, జిల్లా అధ్యక్షుడు బుర్ర వెంకన్న, కెచ్చెల కల్పన, జాటోత్ కృష్ణ, కంగాల కల్లన్న, బానోత్ ధర్మ, నాగేశ్వరరావు, వీరబాబు, రామారావు, లక్ష్మణరావు, ఆజాద్, దాసరి సాయన్న, మునిగేలా శివప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని దర్శి శ్రీనివాస్ గుప్తా సూచన

**అశ్వరావుపేట, జూలై 13 (జనంసాక్షి):**

అంతర్జాతీయ వాసవీ క్లబ్స్ జిల్లా వి-106ఎ ద్వితీయ క్యాబినెట్ సమావేశం ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని ఐస్ మ్యాజిక్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. జిల్లా గవర్నర్ చారుగుళ్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అంతర్జాతీయ వాసవీ క్లబ్స్ కార్యదర్శి (అడ్మినిస్ట్రేషన్) దర్శి శ్రీనివాస్ గుప్తా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని వివిధ వాసవీ క్లబ్స్ చేపట్టిన సేవా కార్యక్రమాలు, క్లబ్స్ సాధించిన ప్రగతిని సమీక్షించారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించిన "డాన్ టు డస్క్" సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, క్లబ్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులతో పాటు రీజియన్, జోన్ చైర్మన్లను ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్య అతిథి దర్శి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ, సభ్యులు నాయకత్వ లక్షణాలను మరింత పెంపొందించుకోవాలని, సమాజ సేవకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లా వి-106ఎను సేవా కార్యక్రమాల్లో ఆదర్శ జిల్లాగా నిలబెట్టేందుకు ప్రతి సభ్యుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వాసవీ గవర్నింగ్ బోర్డు సభ్యులు డాక్టర్ కాంతారావు, రీజియన్ చైర్మన్లు సింధు, బోర్ల పుల్లారావు, గుమ్మడవల్లి శ్రీనివాస్, దోసపాటి వెంకటేశ్వరరావు, గెల్లా కృష్ణవేణి, జజ్జూరి శ్రీనివాస్, పులికొండ శ్రీనివాస్, జిల్లా క్యాబినెట్ ప్రధాన కార్యదర్శి (అడ్మినిస్ట్రేషన్) చింతల వినోద్ కుమార్, మాజీ ఐపీసీ దారా మల్లికార్జునరావు, అంతర్జాతీయ వైస్ ప్రెసిడెంట్ పోలిశెట్టి శివకుమార్, జిల్లా క్యాబినెట్ ప్రధాన కార్యదర్శి (సర్వీసెస్) రేపాక ధనుంజయ రాజా మనోహర్, రీజియన్ చైర్మన్ కోరి కృష్ణప్రసాద్, జోన్ చైర్మన్లు ధూపగుండ్ల వీర రాఘవులు, సమయమంతుల మోహన్ గంగాధర్, బచ్చు రవి, తూపుగుంట్ల శ్రావణి, కుమార్ రాజా, మహాత్మా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జల్లపల్లి దేవరాజుతో పాటు అంతర్జాతీయ వాసవీ క్లబ్స్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు, సమన్వయకర్తలు, జిల్లా అధికారులు, వివిధ క్లబ్స్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, సీనియర్ వాసవీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలి

### కలెక్టర్ అనురాగ్ జయంతి

ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ కృతిక, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జెడ్పీ సీఈఓ శోభా రాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



**నూతనకల్ జూలై 13 (జనంసాక్షి):** విధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో సునీత తహసిల్దార్ శ్రీనివాసరావులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బిసి బాలుర, బాలికల వసతి గృహంతో పాటు ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు ఈ మేరకు విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సంక్షేమ అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమం లో వసతి గృహాల అధికారులు అంజయ్య లింగరాజు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనది

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్



**రామన్నపేట, జూలై 13 (జనంసాక్షి):**

ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైందని ప్రతి ఓటరు కు ఇచ్చిన ఏమున్యరేషన్ జాగ్రత్తగా నింపి ఎన్నికల అధికారులకు, బి ఎల్ ఓ, పార్టీల బిఎల్ఎ ఏజెంట్ కు పారం అందించాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. పారం నింపి ఇవ్వని పక్షంలో ఓటు ఉండదని ఆయన తెలిపారు. ఏ ఒక్కరూ ఓటు కూడా మిస్ కాకుండా చూసి బాధ్యతగా మన అందరిపై ఉందని ఇంటింటికి వెళ్లి ఓటరుకు కార్యకర్తలు సూచించాలని తెలిపారు. జిల్లాలోని జరుగుతున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) ప్రక్రియ అత్యంత కీలకమైంది అన్నారు. ప్రతి ఓటరు హక్కును కాపాడుకోవాలని నిర్లక్ష్యం చేయరాదన్నారు. జిల్లాలోని ప్రతి కుటుంబ తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ఎవరైతే సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించాలని సూచించారు. అధికారులు నిస్కపాక్షపాతంగా పారదర్శకంగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన కోరారు.

## పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

### ఎంపీడీవో జలంధర్ రెడ్డి

**వలిగొండ, జూలై 13 (జనంసాక్షి)**

మండలంలోని లోతుకుంట గ్రామంలోని బాలికల మోడల్ స్కూల్ హాస్టల్ లో ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ హాస్టల్‌లోని సౌకర్యాలు, స్టోర్ రూమ్‌లలో అందుబాటులో ఉన్న నిత్యావసర వస్తువుల నిల్వలను పరిశీలించారు. అలాగే వంటగది, పరిసరాల పరిశుభ్రతను తనిఖీ చేసి, విద్యార్థినుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరిశుభ్రతను ఎల్లప్పుడూ కచ్చితంగా పాటించాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు. హాస్టల్ ఆవరణలో నిర్మాణంలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ, సోక్‌పిట్ల శాంక్షన్ అయినందున నిర్మాణ పనులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను, అధికారులను ఆదేశించారు. తనిఖీలో భాగంగా మధ్యాహ్న భోజన సమయంలో వడ్డిస్తున్న ఆహారం, తినుబండారాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థినులతో ప్రత్యక్షంగా మాట్లాడి భోజనం నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకోగా, వారు అందిస్తున్న ఆహారం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థినులకు దుప్పట్లను పంపిణీ చేసి, వారి అవసరాలను అడిగి తెలుసుకుని, ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి క్రాంతి , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రయీసున్నిసా బేగం , హెల్త్ అండ్ వెల్‌నెస్ ఆఫీసర్ అనిత , తల్లిదండ్రులు , విద్యార్థినులు పాల్గొన్నారు.

## పాఠశాలకు పంప్ సెట్ అందజేత

**మద్దిరాల జులై 13( జనంసాక్షి)**

విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలకు పంపుసెట్టు బహుకరించడం హర్షించదగ్గ విషయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహీర్ అన్నారు, సోమవారం మండల పరిధిలోని పోలుమల్ల ఎంపీపీ ఎస్ పాఠశాలకు గ్రామానికి చెందిన గన్ను సాయి తేజ రెడ్డి తన తండ్రి వెంకటరెడ్డి జ్ఞాపకార్థం 25 వేల విలువగల మోటర్ పంప్ సెట్ పాఠశాలకు అందజేశారు, ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు ఉపాధ్యాయులు అభినందించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేసు లింగయ్య, తో పాటు గ్రామస్తులు ఉపాధ్యాయులు అభినందించారు



# గుర్రంపోడులో వీఓఏల ధర్నా

## సమస్యల పరిష్కారానికి వీఓఏల ధర్నా

**గుర్రంపోడు, జూలై 13:(జనంసాక్షి)**

సమస్యల పరిష్కారానికి వీఓఏలు సోమవారం వీఓఏల మహిళా సమాఖ్య కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఓఏలకు 18 వేల రూపాయల కనీస వేతనం ఇవ్వాలని, పది లక్షల సాధారణ బీమా, ఆరోగ్యబీమా కల్పించాలని, ప్రతి గ్రామ సంఘానికి ట్యాబ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదాయం లేని గ్రామ సంఘానికి 20 లక్షల రూపాయల స్టైఫండ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం అధ్యక్షురాలు ఎస్. సైదమ్మ, కవిత, లక్ష్మి, విష్ణు, వి. యాదయ్య, శంకర్, రుద్ర, పుష్ప, సునీత, రజిత తదితరులు పాల్గొన్నారు




# సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ స్మార్ట్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి

## సైబర్ నేరాల నియంత్రణ, అవగాహన కల్పించాలి:డీఐజీ జోయెల్ డేవిస్

**యాదాద్రి, కరస్పాండెంట్ జూలై 13 (జనం సాక్షి)**



సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ స్మార్ట్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, సైబర్ నేరాల నియంత్రణ, అవగాహన కల్పించాలని డీఐజీ జోయెల్ డేవిస్ అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు శాఖ పనితీరుపై డీఐజీ జోయెల్ డేవిస్ సమగ్ర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్, అదనపు ఎస్పీలు లక్ష్మీనారాయణ, వినోద్ కుమార్, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్‌హెచ్‌వోలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సమావేశంలో జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితి, నమోదవుతున్న నేరాలు, నేర నియంత్రణ, దర్యాప్తు పురోగతి, ప్రజా భద్రతకు సంబంధించిన అంశాలపై డీఐజీ గారు సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో నేరాల తీరు, నేర నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించాలని, ప్రమాదాలకు గురయ్యే బ్లాక్‌స్పాట్ ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, జిల్లావ్యాప్తంగా సీసీటీవీ నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం భద్రతా ఏర్పాట్లు, నిఘా వ్యవస్థపై సమీక్ష చేయాలని అన్నారు. అదేవిధంగా వీఐపీ పర్యటనలు, ముఖ్య కార్యక్రమాల బందోబస్తు నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, భరోసా కేంద్రం పనితీరు, బాధితులకు అందుతున్న సేవలపై సమీక్ష,సైబర్ నేరాల నియంత్రణ, అవగాహన కార్యక్రమాలు, వేగవంతమైన దర్యాప్తు చేపట్టాలని, భద్రతా లోపాలను గుర్తించి వెంటనే సరిదిద్దే చర్యలు తీసుకోవాలని, ప్రధాన రహదారులపై అత్యాధునిక ఏఐ ఆధారిత కెమెరాల ఏర్పాటు, ట్రాఫిక్ నిర్వహణ, నేరాల గుర్తింపు, వాహనాల పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ స్మార్ట్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్ కేసుల త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి, శిక్షల శాతం పెంచే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి ప్రజల్లో పోలీసులపై విశ్వాసాన్ని పెంపొందించేలా పనిచేయాలని సూచించారు. జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన, ప్రజా అనుకూల పోలీసింగ్ సేవలు అందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని సూచించారు.

# మహిళలకు, బాలికలకు భద్రత కల్పించడమే లక్ష్యం

**○ఆమె భద్రతకు పోలీస్ అక్క కార్యక్రమం**

**○సూర్యాపేట జిల్లాలో పోలీస్ అక్క కార్యక్రమం ప్రారంభించిన ఎస్పీ నరసింహ**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

తెలంగాణ పోలీసులు వినూత్నంగా చేపట్టిన పోలీసు అక్క అనే కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో మహిళా పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అక్క కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం నందు అన్ని పోలీసు స్టేషన్ ల నుండి పోలీస్ అక్కలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ అధ్వర్యంలో తెలంగాణ డీజీపీ మహిళల, బాలికల, విద్యార్థినుల రక్షణ కోసం పోలీస్ అక్క అనే విశిష్టమైన, వినూత్నమైన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. సమాజంలో మహిళలకు, పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులకు ధైర్యం కల్పించడం, పోలీసు స్టేషన్ కు వచ్చే మహిళా ఫిర్యాదుదారులకు, బాధితులకు భరోసా కల్పించడం, స్నేహపూర్వక వాతావరణంలో వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేయడం ఈ పోలీస్ అక్క కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. మహిళలు, విద్యార్థినులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండా లేదా భయపడకుండా తమ సమస్యలను ఒక సొంత అక్కతో పంచుకున్నట్లు పోలీసులతో పంచుకునేలా చేయడం అన్నారు.మన సమాజంలో మహిళల, విద్యార్థినుల రక్షణలో, భద్రతలో ఎన్నో మార్పులు, ఎన్నో చట్టాలు ఆధునికరించబడ్డాయని పేర్కొన్నారు.కొత్త చట్టాలు వచ్చాయని, షీ టీం, భరోసా సెంటర్, సఖీ సెంటర్, ఇలా అనేక రక్షణ విభాగాలు వచ్చాయన్నారు. సతీసహగమనం లాంటి పరిస్థితుల నుండి శాస్త్ర సాంకేతిక అవిష్కరణలు చేయడం, చట్టాలను, ప్రభుత్వ పాలనను నడిపించే స్థాయికి మహిళలు ఎదిగారని అన్నారు.మహిళలకు హక్కులను సాధించడంలో ఎందరో మహానుభావులు కృషి చేశారని అన్నారు. ఇలాంటి సమాజంలో నేడు మహిళల, విద్యార్థినుల రక్షణ పోలీసు అక్క బాధ్యత అన్నారు. మహిళల, విద్యార్థినుల రక్షణలో పోలీసు అక్క పటిష్టంగా పని చేయాలని అన్నారు. పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులకు భద్రత, భరోసా కల్పించడం తో పాటుగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బాలికల విద్యాలయాలను, కాలనీలోని మహిళా సంఘాలను సందర్శించి మహిళల రక్షణ చట్టాల గురించి, షీ టీం, భరోసా పోలీస్, పోక్సో చట్టాల గురించి అవగాహన కల్పించాలన్నారు. నెలలో ఒక రోజు బాలికల హాస్టల్స్ నందు నిద్రించి స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించాలన్నారు. పోలీస్ యూనిఫాం ధరించి పోలీస్ అక్క ఆదర్శంగా ఉండాలని కోరారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళా కానిస్టేబుల్‌ను పోలీస్ అక్కగా నియమించినట్లు తెలిపారు.దీని ద్వారా ఆకతాయిల వేధింపులు, ర్యాగింగ్, బాల్య వివాహాల వంటి సామాజిక అరిష్టాల నివారణకు ఇది ఎంతో తోడ్పడుతుంద న్నారు. బాధితుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతూ చట్టపరమైన చర్యలు, కౌన్సెలింగ్ అందిస్తారని తెలిపారు.ఈ కార్య క్రమం ద్వారా విద్యార్థినులలో ఆత్మస్థైర్యం పెరిగి, తమకు ఏ సమస్య ఎదురైనా తక్షణమే స్పందించే ధైర్యం కల్గుతుంద న్నారు. సమస్యలు, వేదింపులు ఉంటే డయల్ 100, 112 లను సంప్రదించి పోలీసు సేవలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, మహిళా ఎస్ఐ లు మౌనిక, నీలిమ, ఝాన్సీ రాణి, ఏఎస్ఐలు సైదాని, అరుణాదేవి, కవిత, మహిళా సూపరింటెండెంట్ సబితా రాణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.





# పోచంపల్లిలో మహిళ అనుమానాస్పద మృతి

భూదాన్ పోచంపల్లి, జూలై 13 (జనం సాక్షి):



పట్టణ కేంద్రంలోని చౌటుప్పల్ చౌరస్తాలో భవాని జ్యువెలర్స్, భవాని క్లాత్ షోరూమ్ నిర్వహిస్తున్న రాజస్థాన్‌కు చెందిన మనీష్ కుమావత్ భార్య రాణిదేవి కుమావత్ (28) సోమవారం అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందింది. స్థానికుల సమాచారం మేరకు, గత నాలుగేళ్లుగా పోచంపల్లిలో నివాసముంటున్న ఈ దంపతులకు రెండున్నరేళ్ల కుమారుడు ఉన్నాడు. ఇటీవల లక్ష్మణ్ కాలనీలో అద్దెకు చేరిన వీరి మధ్య గత రెండు రోజులుగా కుటుంబ కలహాలు జరిగినట్లు తెలిసింది. సోమవారం మధ్యాహ్నం సుమారు 3:30 గంటలకు రాణిదేవి రెండో అంతస్తు నుంచి కిందపడగా, భర్త హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదమా, ఆత్మహత్యా లేదా ఇతర కారణాలా అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.


# తెలంగాణలో పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**

తెలంగాణ రాష్ట్రంలో 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని సూర్యాపేట డీఎస్సీ 2003 ఓపిఎస్ పోరాట సమితి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓపీఎస్ వాగ్దానాన్ని అమలు చేశారని, తెలంగాణలో కూడా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి ఉపాధ్యాయులకు భరోసా కల్పించేలా పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఒకటే నోటిఫికేషన్ ద్వారా రిక్రూట్మెంట్ జరిగిందని తెలిపారు. ఓపిఎస్ అనేది తమ హక్కు తమ భవిష్యత్తు అని, తమకు ఉద్యోగ భద్రతను కల్పిస్తుందని తెలిపారు. 2003 నవంబర్ లో నోటిఫికేషన్ విడుదల చేసి 2005లో నియామకం చేయటం వల్ల తమకు అన్యాయం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో 2003 డిఎస్సి ఓపిఎస్ పోరాట సమితి నాయకులు మామిడి శ్రీను, ఎం.యాదగిరి, వీరబోయిన వెంకటేశ్వర్లు, వై. అమరేందర్, టి.వెంకన్న, బి.శ్రీనివాస్ చారి, ఎండి వసివుల్లా, ఎం.శ్రీధర్ రెడ్డి, రాంప్రసాద్, ఆర్.రామచంద్రయ్య, ఎస్.రాములు, సింహాద్రి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించడమే లక్ష్యం: డీఐజీ డి. జోయెల్ డేవిస్




నల్లగొండ ప్రతినిధి, జూలై 13,(జనం సాక్షి): ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే ప్రతి పోలీసు అధికారి ప్రధాన లక్ష్యంగా ఉండాలని యాదాద్రి జోన్ డీఐజీ డి. జోయెల్ డేవిస్, ఐపీఎస్ పేర్కొన్నారు. సోమవారం నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన ఆయన జిల్లా పోలీసు అధికారులతో సమగ్ర నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లాలో శాంతిభద్రతలు, నేరాల పరిస్థితి, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, ట్రాఫిక్ నిర్వహణ, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్, ప్రజలకు అందిస్తున్న సేవలపై ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా పోలీసు శాఖ పనితీరు ప్రశంసనీయమని అభినందించారు. ఇదే అంకితభావంతో ప్రజలకు సేవలు కొనసాగించాలని సూచించారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేస్తూ, నేరాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందస్తు చర్యలతో వాటిని అరికట్టడమే సమర్థవంతమైన పోలీసింగ్ అని అన్నారు. గ్రామస్థాయిలో విలేజ్ పోలీసింగ్‌ను బలోపేతం చేసి ప్రజలతో నిరంతరం మమేకమవ్వాలని, రౌడీషీటర్లు, బైండోవర్ వ్యక్తులు, పాత నేరస్తులు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాదారులపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు. నైట్ పెట్రోలింగ్, నాకాబందీలు, కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, వాహన తనిఖీలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అంతర్రాష్ట్ర సరిహద్దు జిల్లా కావడంతో గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఐజీ తెలిపారు. ప్రతి కేసులో శాస్త్రీయ ఆధారాలు, ఫోరెన్సిక్ సాక్ష్యాలు, డిజిటల్ ఎవిడెన్స్ వినియోగంతో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, తద్వారా నిందితులకు కోర్టుల్లో శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, అలాగే ట్రాఫిక్ నియమాల అమలులో కఠినంగా వ్యవహరించి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పీ డీఎస్పీలు, సీఐలు, ఎస్‌హెచ్‌ఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి నేరాల పరిస్థితి, పెండింగ్ కేసులు, దర్యాప్తు, శాంతిభద్రతలు, కమ్యూనిటీ పోలీసింగ్, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రమేష్, వివిధ విభాగాల డీఎస్పీలు, జిల్లా సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.





### ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**భూదాన్ పోచంపల్లి, జూలై 13 (జనంసాక్షి):** భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఎంపీతో చర్చించినట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా సీనియర్ నాయకుడు పాక మల్లేష్ యాదవ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, వంకమామిడి సర్పంచ్ మచ్చ శ్రీనివాస్, ఆర్‌టీఐ రాష్ట్ర అధ్యక్షుడు ఏర్పుల శ్రీనివాస్, భువనగిరి కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుత్తి బాల శంకర్, పాపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఐకెపి వివోఏ ల సమస్యలు పరిష్కరించాలి - ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం వేతనాలు చెల్లించాలని ధర్నా



**పి.ఏ.పల్లి,జూలై 13 (జనంసాక్షి)** ఐకెపి వివోఏ లు తమ సమస్యలు పరిష్కరించాలని పి.ఏ.పల్లి మండల కేంద్రంలోని సంఘమిత్ర కార్యాలయం నందు ధర్నాకు దిగారు. ఈ ధర్నా కార్యక్రమంలో వి ఏ ఓ ల సంఘం అధ్యక్షుడు వెంకన్న యాదవ్ మాట్లాడుతూ మహిళా సంఘాలను బలోపేతం చేసే వీవోఏ లకు 18 వేల రూపాయల వేతనం పెంచాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఇచ్చిన హామీల ప్రకారం వేతనాలు చెల్లించాలని,అదేవిధంగా సంఘాలను ఆన్లైన్ చేసేందుకు ట్యాబులు మరియు నెట్వర్క్ సౌకర్యం కూడా కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వి ఏ ఓ లు లచ్చిరాం,సైదమ్మ, వెంకటయ్య,రవీందర్,సైదులు తదితరులు పాల్గొన్నారు.



### ఎస్బీఐ శాలరీ ప్యాకేజ్ అకౌంట్ పై అవగాహన సదస్సు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూర్యాపేట రీజినల్ బిజినెస్ ఆఫీస్,జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమక్షంలో స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ శాలరీ ప్యాకేజ్ అకౌంట్ గురించి అవగాహన సదస్సును సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించారు. ఈ సదస్సులో ప్రతి ఒక్క స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయ్ తమ శాలరీ జమ అయ్యే అకౌంట్ ను స్టేట్ గవర్నమెంట్ సాలరీ ప్యాకేజ్ అకౌంట్ గా మారితేనే బ్యాంక్ వారు ప్రొవైడ్ చేసే కోటి రూపాయల యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్,ఇతర బెనిఫిట్స్ తో పాటుగా ఎంప్లాయ్ కుటుంబ సభ్యులకు వర్తించే విధంగా అకౌంట్ పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ హరిసింగ్, ఎస్బీఐ రీజినల్ మేనేజర్ అనిల్ కుమార్, ఎజీమ్ నితిన్ కుమార్ మాలేత్కర్ , చీఫ్ మేనేజర్ అరుంధతి, మేనేజర్ నీలిమ, బ్రాంచ్ మేనేజర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

### 100% ఓటరు నమోదును పూర్తి చేసిన బిఎల్ఓ అనిత

**నూతనకల్, జూలై 13 ( జనంసాక్షి)** సర్ కార్యక్రమంలో భాగంగాప్రస్తుతం జరుగుతున్న ఓటరు నమోదు ప్రక్రియను మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలోని పోలింగ్ కేంద్రం నెంబర్ 178 కి బి ఎల్ ఓ గా పనిచేయుచున్న లింగాల అనిత ఓటరు నమోదు ప్రక్రియను 100% పూర్తిచేసి చీఫ్ ఎలక్టోరల్ అధికారి ద్వారా కమాండేషన్ సర్టిఫికెట్ జారీ చేయుటకు ఎన్నికైనట్లు సోమవారం వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబద్ధతతో సమయానుకూలంగా పనిచేయడం ద్వారా నాకు అప్పగించిన పని పూర్తి చేయడంతోనే నాకు ఇలాంటి అవకాశం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. తోటి బిఎల్వోలు, గ్రామస్తులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జీవిబిఎల్‌తో వ్యాపార అభివృద్ధి

**సూర్యాపేట(జనంసాక్షి) :** గ్రేటర్ వైశ్య బిజినెస్ లీడర్స్ లో సభ్యత్వ నమోదుతో కమ్యూనిటీలో వ్యాపారం అభివృద్ధి చెందుతుందని జీవీబీఎల్ ఫౌండర్ అండ్ సీఈవో మంచి రాజశేఖర్, ప్రెసిడెంట్ జిల్లా ప్రసాద్ అన్నారు. ఆదివారం రాత్రి జిల్లా కేంద్రంలోని బాలాజీ మినీ బ్యాంకెట్ హాల్ లో జీవిబిఎల్ సంకల్ప్ లీడర్స్ సూర్యాపేట లీడర్స్ కనెక్ట్ కార్యక్రమాన్ని హీరో షోరూం ఎండీ రాచర్ల కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య వ్యాపారవేత్తలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, పరిచయాలు పెంపొందించడం, పరస్పర సహకారంతో వ్యాపార అవకాశాలను విస్తరించడం, నాయకత్వాన్ని అభివృద్ధి చేయడం అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. జీవిబిఎల్ యొక్క విజన్ సభ్యత్వ ప్రయోజనాలు, వ్యాపార విస్తరణ అవకాశాలు, నెట్వర్కింగ్ ద్వారా కలిగే ప్రయోజనాలను గురించి వివరించారు. మెట్రో నగరాల నుండి చిన్న చిన్న పట్టణాలకు కూడా వ్యాపార విస్తరణతో పాటు అభివృద్ధి చెందవచ్చని అన్నారు. గివ్ బిజినెస్ టేక్ బిజినెస్ కాన్సెప్ట్ తో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అనంతరం సుధాకర్ పివిసి ఎండి మీలామహదేవ్, పట్టణ ప్రముఖులు మొరిశెట్టి లక్ష్మాదిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జివిబిఎల్ సెక్రటరీ రవి కొండూరి, ఈసీ మెంబర్ కృష్ణ మోహన్ గుప్తా, పట్టణ ప్రముఖ వ్యాపారులు నూక రవిశంకర్, కక్కిరేణి చంద్రశేఖర్, తోట శ్యామ్ ప్రసాద్, పోలా రాధాకృష్ణ,చల్లా లక్ష్మీకాంత్, బెలిదే శ్రీనివాసులు, భువనగిరి విజయ్, రాచకొండ శ్రీనివాస్, గుమ్మడివెల్లి శ్యాంసుందర్, మిట్టపల్లి రమేష్,బిక్కుమల్ల కృష్ణ, సోమ వెంకటేశ్వర్లు, కక్కిరేణి ప్రసాద్, కర్నాటి నాగేశ్వరరావు, శ్యామ్,శ్రీనాథ్, కక్కిరేణి మోహన్, కందిమల్ల రమేష్, గుడిపాటి రమేష్,దేవరశెట్టి ఉమారాణి, తెల్లాకుల శ్రీదేవి,పోలా సుధామణి తదితరులు పాల్గొన్నారు.




### ప్రైవేట్ పాఠశాలల వివరాల కోసం ఏబీవీపీ ఆర్టిఐ దరఖాస్తు

**హుజూర్‌నగర్, (జనం సాక్షి):** పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల వివరాలను సమాచార హక్కు చట్టం కింద కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. హుజూర్ నగర్ పట్టణంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల జాబితా, గుర్తింపు, యాజమాన్య వివరాలు, సీబీఎస్ ఈ అనుబంధం ఉన్న స్కూళ్ల వివరాలు, అఫిలియేషన్ నంబర్లు, గుర్తింపు ఉత్తర్వుల ప్రతులను అందించాలని దరఖాస్తులో కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు పారదర్శక సమాచారం అందాలనే ఉద్దేశంతో ఈ చర్య చేపట్టినట్లు ఏబీవీపీ టౌన్ నాయకుడు నవీన్ కుమార్ గౌడ్ తెలిపారు. సమాచార చట్టం ప్రకారం నిర్ణీత గడువులో సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విష్ణు, నవీన్, సంపత్, శేఖర్, జావీద్, నరేష్ పాల్గొన్నారు.



# నైరుతి దగా.. చండూరులో ముంచుకొస్తున్న కరువు ఛాయలు..!

- ఎండిపోతున్న నారుమళ్లు..
- అడుగంటిన జలాలు.. అగ్నిగుండంలా.. మారిన నేల..
- మాడిపోతున్న పత్తి, కంది పంటలు.. విలవిలలాడుతున్న అన్నదాత..
- నెలాఖరు వరకు ఇదే పరిస్థితి కొనసాగితే రైతుల బతుకులు రోడ్డున పడటం ఖాయం..?
- కూలీలకు దొరకని పని.. జీవనోపాధి కరవై అల్లాడుతున్న వలస జీవులు
- ప్రభుత్వం తక్షణమే స్పందించి, కరువు పరిస్థితులను సమీక్షించి తగిన చర్యలు చేపట్టాలి..



చండూరు, జూలై 13 (జనంసాక్షి)

ఆకాశం వైపు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూడటం.. మబ్బులు కమ్ముకొస్తున్న ప్రతిసారీ ఆశగా మురిసిపోవడం.. తీరా చినుకు కూడా రాలకుండానే అవి దాటిపోతుంటే గుండె చెరువై కన్నీరు పెట్టడం.. ప్రస్తుత నల్లగొండ జిల్లా చండూరు మండల రైతాంగం అనుభవిస్తున్న నరకయాతన ఇది. నైరుతి రుతుపవనాలు ముఖం చాటేయడంతో మండలంలో కరువు పరిస్థితులు వేగంగా కమ్ముకొస్తున్నాయి. జూలై సగం దాటినా వానజాడ లేకపోవడంతో వ్యవసాయ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.?సాధారణంగా ఈపాటికి ఊపందుకోవాల్సిన సాగు పనులు వర్షాభావం వల్ల పూర్తిగా మందగించాయి. మండలం లో భూగర్భ జలాలు ఇప్పటికే పాతాళానికి పడిపోయాయి. బోర్లలో నీరు లేక, బావులు ఎండిపోయి వివిధ పంటల నాట్ల కోసం సిద్ధం చేసుకున్న నారుమళ్లు, విత్తనాలు భూమిలోనే మాడిపోతున్నాయి. భానుడి భగభగలకు పత్తి, కంది, మొక్కజొన్న, పప్పు దినుసుల విత్తనాలు మొలకెత్తకముందే ఎండిపోతుండటం తో రైతులు లబోదిబోమంటున్నారు. వేల రూపాయలు అప్పులు తెచ్చి విత్తనాలు వేశాం.. ఇప్పుడు చూస్తే నేల అగ్నిగుండంలా మారింది. ఈ నెలాఖరు వరకు ఇదే పరిస్థితి కొనసాగితే మా బతుకులు రోడ్డున పడటం ఖాయం అని ఓ రైతు కన్నీటిపర్యంతమయ్యాడు. కరువు ప్రభావం కేవలం రైతులపైనే కాదు, వారిని నమ్ముకున్న వ్యవసాయ కూలీలపై కూడా తీవ్రంగా పడింది. సాగు పనులు నిలిచిపోవడంతో కూలీలకు రోజువారీ పనులు దొరకడం గగనంగా మారింది. నిత్యం పనులతో బిజీగా ఉండాల్సిన గ్రామాల్లో ఇప్పుడు నిశ్శబ్దం ఆవరించింది. చేతిలో పైసా లేక, కుటుంబ పోషణ గడవడమే కష్టంగా మారిందని, జీవనోపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.?ప్రభుత్వం తక్షణమే స్పందించి, కరువు పరిస్థితులను సమీక్షించి తగిన చర్యలు చేపట్టాలని, నష్టపోయిన రైతాంగాన్ని, పనులు లేని కూలీలను ఆదుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.





## గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మేడి ముకుంద

రామన్నపేట, జూలై 13 (జనంసాక్షి):

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మేడి ముకుందం అన్నారు. సోమవారం మండలంలోని మునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు, వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఆసుపత్రిలో ఉన్న సమస్యలను స్థానిక ప్రజల నుంచి తెలుసుకొని, తాగునీరు, పరిశుభ్రత, వైద్యులు, సిబ్బంది కొరత వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం, గీత కార్మిక సంఘం నాయకులు తోలుపునూరి జితేందర్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ,ఐద్వా సంఘం మండల కార్యదర్శి జంపాల అండాలు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలతో విద్యారంభం చేసిన మిసాల శ్రీహంష్

- విగ్రహానికి నివాళులర్పించి తొలి అడుగు...
- తోటి విద్యార్థులకు చాక్లెట్లు పంచిన చిన్నారి

భూదాన్ పోచంపల్లి, జూలై 13(జనంసాక్షి):

విద్యే సమాజ మార్పుకు శక్తివంతమైన ఆయుధమని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గాన్ని ఆదర్శంగా తీసుకుంటూ మిసాల శ్రీహంష్ తన విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టాడు. పాఠశాలకు వెళ్లే ముందు భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించాడు. అనంతరం తొలిసారిగా పాఠశాలకు చేరుకుని సహ విద్యార్థులకు చాక్లెట్లు పంచి ఆనందాన్ని పంచుకున్న శ్రీహంష్, అనంతరం తన తరగతి గదిలో కూర్చొని విద్యాభ్యాసాన్ని ప్రారంభించాడు. ఈ సందర్భంగా శ్రీహంష్ తండ్రి మిసాల సైదులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విద్య ద్వారానే సమాజంలో సమానత్వం, స్వాభిమానం, సామాజిక న్యాయం సాధ్యమని అన్నారు. అదే స్ఫూర్తితో నా కుమారుడి విద్యాభ్యాసాన్ని అంబేద్కర్‌కు నివాళులర్పించి ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రతి చిన్నారి విద్యతో పాటు రాజ్యాంగ విలువలు, మానవతా భావాలను అలవర్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అంబేద్కర్ ఆశయాల పట్ల కుటుంబానికి ఉన్న గౌరవాన్ని, విద్య పట్ల వారి నిబద్ధతను ప్రతిబింబించిందని స్థానికులు అభినందించారు.

## జిల్లా సెన్సస్ హ్యాండ్ బుక్ తయారీకి శిక్షణ ప్రారంభం

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):

జిల్లా అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో సెన్సస్ హ్యాండ్ బుక్ అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. 2027 జనాభా గణనలో భాగంగా జిల్లా సెన్సస్ హ్యాండ్ బుక్ తయారీకి క్షేత్రస్థాయిలో పనిచేసే గణకులకు సోమవారం జిల్లా కేంద్రంలో శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 265 గ్రామాలు, 5 మున్సిపాలిటీల పరిధిలో సమగ్ర సమాచార సేకరణ కోసం మొత్తం 270 మంది గణకులను నియమించినట్లు తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమం జూలై 13 నుండి 18వ తేదీ వరకు మొత్తం ఆరు రోజుల పాటు కొనసాగుతుందని, ప్రతిరోజూ 50 మంది చొప్పున శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామ డైరెక్టరీ తయారీలో భాగంగా గణకులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రధానంగా 9 అంశాలపై నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.విద్యా సదుపాయాలు, వైద్య సౌకర్యాలు, నీరు పారిశుద్ధ్యం, కమ్యూనికేషన్, రవాణా సౌకర్యాలు, బ్యాంకులు రుణాలు, విద్యుత్ సౌకర్యాలు, భూవినియోగం, ప్రధాన వ్యవసాయ, తయారీ ఉత్పత్తులు, హస్తకళలు, గ్రామ పరిశీలన అంశాలపై ఎక్కడా తప్పులు దొర్లకుండా, వాస్తవ సమాచారాన్ని సేకరించి నిర్ణీత గడువులోగా నివేదికలను సమర్పించాలని గణకులను కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి ఎల్. కిషన్, జిల్లా సెన్సస్ అధికారి ఇస్లావత్ హోబాలాల్, గణంకా అధికారి వి.రామారావు, ఉప గణంక అధికారి ఎం.రాజేష్, పర్యవేక్షకులు దున్న శ్యామ్, వివిధ శాఖల అధికారులు, గణకులు పాల్గొన్నారు.





## చేనేత కార్మికులకు పని కల్పించే ధ్యేయంగా పనిచేస్తాం..

### జనంపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షులు వనం శ్రీనివాస్

### నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

రామన్నపేట, జూలై 13 (జనంసాక్షి):

చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పించే విధంగా నూతన కార్యవర్గం పనిచేస్తుందని జనంపల్లి వెంకటరమణ చేనేత సహకార సంఘం అధ్యక్షులు వనం శ్రీనివాస్ అన్నారు. సోమవారం చేనేత సహకార సంఘం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఎన్నికల అధికారి తరుణ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం నూతన అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ చేనేత కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని సంఘ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు. సంఘం ఉపాధ్యక్షులు ఎక్కలదేవి నరసింహ, కార్యదర్శి సంగిశెట్టి గోవర్ధన్, కోశాధికారి కైరంకొండ సరిత, డైరెక్టర్లు సంగిశెట్టి ధనుంజయ, సంగిశెట్టి బిక్షం, కర్నాటి నరసింహ, కైరంకొండ శ్రవణ్ కుమార్, సంగిశెట్టి అనిత లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చేనేత వృత్తిదారులు, కార్మికులు, పద్మశాలీలు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఈశ్వరమ్మ యాదవ్‌పై అనుచిత వ్యాఖ్యలు

## జక్కిడి ప్రభాకర్ రెడ్డిపై చర్యలకు డిమాండ్

**మాడుగులపల్లి, జూలై 13 (జనంసాక్షి):**
యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యురాలు, 82 ఏళ్ల వృద్ధురాలు, బీసీ సామాజికవర్గానికి చెందిన పోషబోయిన ఈశ్వరమ్మ యాదవ్‌పై అహంకారపూరితంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన జక్కిడి ప్రభాకర్ రెడ్డిని, ఆయన కుమారుడు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డిని తక్షణమే కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఊరిబండి శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు సోమవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఫ్లెక్సీలో ఫోటో వేయలేదనే నెపంతో తల్లి సమానురాలైన వృద్ధురాలని కూడా చూడకుండా ఈశ్వరమ్మ యాదవ్‌ను అవమానించడం అత్యంత దుర్మార్గమన్నారు మహిళలను, వృద్ధులను అగౌరవపరిచేలా మాట్లాడటం జక్కిడి ప్రభాకర్ రెడ్డి అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు ఈశ్వరమ్మ యాదవ్‌కు



ప్రభాకర్ రెడ్డి వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు మహిళలపై అనుచితంగా ప్రవర్తించిన తండ్రీకొడుకులిద్దరిపై కాంగ్రెస్ అధిష్టానం తక్షణమే క్రమశిక్షణా చర్యలు తీసుకోకపోతే బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిరసనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూమిని, నీటిని బ్రతకనిద్దాం భావితరాలకు బ్రతుకునిద్దాం



### మాడుగులపల్లి కేజీబీవీలో జల సంచాయి-జన్ భాగిదారి కార్యక్రమం

### డబ్బుల్లాగే నీటినీ పొదుపు చేయాలి ఏపీవో నంద్యాల శ్రీనివాస్ రెడ్డి

**మాడుగులపల్లి, జూలై 13 (జనం సాక్షి):**
మండల కేంద్రంలోని మాడుగులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల కేజీబీవీ పాఠశాలలో సోమవారం జల సంచాయి-జన్ భాగిదారి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు, ప్రజల్లో నీటి పొదుపుపై అవగాహన కల్పిస్తూ ఉపాధి హామీ పథకం ఏపీవో నంద్యాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు సమాజంలో పొదుపు సంఘాల మహిళలు డబ్బులను ఎంత జాగ్రత్తగా పొదుపు చేస్తారో, అదే రీతిలో ప్రతి కుటుంబ సభ్యుడు నీళ్లను కూడా పొదుపు చేయాలని పిలుపునిచ్చారు భూగర్భ జలాల నిలువలను ఏ విధంగా పెంచుకోవాలి, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి చెట్లను ఏ విధంగా సంరక్షించాలనే విషయాలపై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు భూమిని, నీటిని బ్రతకనిద్దాం భావితరాలకు బ్రతుకునిద్దాం అనే నినాదంతో గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రతి ఇంటికీ తప్పనిసరిగా ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని, తద్వారా రాబోయే తరాలకు సురక్షితమైన భవిష్యత్తును అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాడుగులపల్లి సర్పంచ్ ఆరూరి నరేష్, ఉప సర్పంచ్ మల్లెపల్లి వెంకన్న, మండల విద్యాధికారి వెంకటమ్మ, కేజీబీవీ ప్రిన్సిపాల్ సునీత, ప్లాంటేషన్ సూపర్వైజర్ మిస్కిన్, టెక్నికల్ అసిస్టెంట్లు పందిరి యాదగిరి, సత్యనారాయణ, పంచాయతీ సెక్రెటరీ శ్రవణ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు, రాజేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాలనే సాగు చేయాలి:ఏడీఏ ప్రశాంతి

**అనంతగిరి,జులై 13 జనంసాక్షి:**
మండలంలోని వాయిల సింగారం గ్రామంలో ఏడీఏ ప్రశాంతి వరి నారుమడులను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వరి రకాలను మాత్రమే సాగు చేయాలని, నారుమడిలో కలుపు నివారణకు విత్తిన 15?20 రోజులకు బిస్పైరిబాక్ సోడియం పిచికారీ చేయాలని, నారు ఎదుగుదలను బట్టి



నత్రజని ఎరువులు వాడాలని సూచించారు. నాట్లకు వారం రోజుల ముందు ఎకరానికి 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు వేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏవో అందె సతీష్, ఏఈఓ అన్వేష్, సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, రైతులు కొల్లు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్, సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన

**మేళ్లచెరువు జనం సాక్షి :**
జిల్లా ఎస్పీ కె. నరసింహ ఆదేశాల మేరకు మేళ్లచెరువు పోలీసు స్టేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని హేమ్లా తండా కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థినులకు షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీసు కళాబృందం సాంస్కృతిక పాటల ద్వారా చైతన్యపరిచింది.




ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామన్నారు. విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డు, ఓటీపీ వివరాలు ఇతరులకు చెప్పవద్దని, ఆశచూపే మాటలకు ఆకర్షితులు కావద్దని సూచించారు. సందేశాల్లో వచ్చే నీలిరంగు లింకులపై క్లిక్ చేసి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు, వేధింపులపై 100కు ఫిర్యాదు చేయాలన్నారు. ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధిస్తే కోదాడ షీ టీం నెంబర్ 8712686056 కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మహిళలు, పిల్లల భద్రత కోసం భరోసా కేంద్రం, టి-సేఫ్ గురించి వివరించారు. అత్యవసర సహాయం కోసం 112 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. వ్యక్తిగత ఫోటోలను ప్రదర్శన చిత్రాలుగా పెట్టవద్దని, సామాజిక మాధ్యమాల్లో బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నంబర్లు బహిర్గతం చేయవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి హరిత, కానిస్టేబుల్ వీరాంజనేయులు, నితిన్ రెడ్డి, ఉపాధ్యాయులు, కళాబృందం ఇన్‌చార్జి యల్లన్న, సభ్యులు గోపయ్య, చారి, కృష్ణ, గురులింగం, నాగార్జున, విద్యార్థినులు పాల్గొన్నారు.

# రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

**హుజూర్‌నగర్, జనంసాక్షి:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం డిమాండ్ చేశారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని అమరవీరుల స్మారక భవనంలో జరిగిన మండల



కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు నష్టం కలిగించే వ్యవసాయ విద్యుత్ మూడో డిస్కం ప్రతిపాదనను రద్దు చేయాలని, వ్యవసాయ విద్యుత్‌ను కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి నెట్టొద్దని అన్నారు. కార్మికుల హక్కులను దెబ్బతీసే 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలను బలహీనపరచడాన్ని ఆపాలని కోరారు. మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ మాట్లాడుతూ వి బి జి -రాంజీ పథకాన్ని రద్దు చేసి ఎంజిఎన్ఆర్ఈజీఎస్ ను యథాతథంగా కొనసాగించాలని అన్నారు. ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలకు జీవనాధారమని, దానిపై నిధుల కోత విధించొద్దని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, వృద్ధ, వితంతు, వికలాంగులకు పింఛన్లు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక నిర్ణయాలు వెనక్కి తీసుకోకపోతే ఐక్యంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో షేక్ సైదా, షేక్ ఖాసిం, చందాల భిక్షం, మాదూరి నరసింహ చారి, సిద్దెల వెంకటయ్య, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, బండి గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలి..

## బంటు వెంకటేశ్వర్లు.. ఆర్డీవో కి వినతిపత్రం

**జనంసాక్షి, మిర్యాలగూడ :**
మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలోసర్వే నెంబరు 198 లో ఆక్రమణకు గురి అయిన ప్రభుత్వ భూమి కాపాడాలని మిర్యాలగూడ ఆర్డీవో గారికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 198లో పోరంబోకు భూమి సుమారు 60 ఎకరాల భూమి ఉన్నదని ఆ



భూమిలో కొంతమంది వ్యక్తులు పెద్దపెద్ద వృక్షాలను తొలగించి పెద్ద గుండ్లు రాళ్లు ను తొలగించి భూమిలోని మట్టిని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు అంతే కాకుండా మట్టి ఎత్తిన తర్వాత ఆ భూమిని ప్రొక్లెయిన్ ల తో డోజర్లతో చదును చేసి కొంతమంది ఆ భూమిని ఆక్రమించుకుంటున్నారని అన్నారు ఆ స్థలాన్ని ఆక్రమించు కొని స్వేచ్ఛగా అందులో పంటలేసి అనుభవిస్తున్నారని సర్వే నెంబరు 198లో పోరంబోకు భూమిని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదిక పైన స్వాధీనం చేసుకుని భూ బకాసురుల వద్ద నుండి ఆ భూమిని కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ విజ్ఞప్తి చేస్తున్నది. ఇప్పటికే మన నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు లేక అనేక గ్రామాలలో ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలకు అవసరమైన స్థలాలు లేక చాలా గ్రామాలు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికి 198 సర్వే నెంబర్లు 40 ఎకరాలు ఆక్రమణకు గురైందని ఆయన అన్నారు. 19 8 సర్వే నెంబర్ భూమిని పూర్తిస్థాయిలో ప్రభుత్వ అధికారులు పరిశీలన చేసి ఆ ప్రభుత్వ భూమిని కాపాడాలని వారన్నారు మీ మెమోరాండం ఇచ్చిన వారిలో ఏ నరహరి బి నాగరాజు ఏ మంగమ్మ చిలకల గంగయ్య తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**
హైకోర్టు న్యాయవాది పూసర్ల రజినీకాంత్ 19వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన స్నేహితుడు,జిల్లా మైనారిటీ నాయకులు ఎస్ఎస్ సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద 55 మంది మహిళలకు చీరలను




పంపిణీ చేశారు. తన ఆత్మీయ స్నేహితుడు రజినీకాంత్ చిత్రపటానికి సాజిద్ ఖాన్‌తో పాటు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాజిద్ ఖాన్ మాట్లాడుతూ రజినీకాంత్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన జ్ఞాపకార్థం ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు.



# సింగర్ జానకమ్మ కు మిర్యాలగూడ కళాకారుల ఘన నివాళి

**జనంసాక్షి, మిర్యాలగూడ :**
మిర్యాలగూడ పట్టణంలోని సుందరయ్య పార్క్‌లో ప్రముఖ గాయని ఎస్. జానకి కి సోమవారం స్థానిక కళాకారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జానకి తెలుగు సినీ సంగీతానికి అందించిన విశిష్ట సేవలను కళాకారులు స్మరించుకున్నారు.
కళాకారులు మాట్లాడుతూ, మధురమైన గానంతో కోట్లాది మంది సంగీతాభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గానకోకిల ఎస్. జానకి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆమె ఆలపించిన వేలాది పాటలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఆమె గానమాధుర్యం తెలుగు సంగీత చరిత్రలో ఎప్పటికీ చెరగని ముద్రగా నిలుస్తుందని అన్నారు. నివాళి కార్యక్రమంలో ఏలె సత్యనారాయణ, కందుకూరి సుదర్శన్,జకినాలపల్లి శ్రీనివాసచారి,వీర ప్రతాప్, ఎం. సత్యనారాయణ చారి,గుంటోజు సత్యనారాయణ,డాక్టర్ రాజు, కస్తూరి ప్రభాకర్, డాక్టర్ పసుపులేటి సుజాత, కాత్రావత్ సరస్వతి, ఆచంట శైలజ, అరుణ, ఆదిమల్ల ఎల్లయ్య, సత్యనారాయణ, కె. జ్యోతి,యాదయ్య, ఉపేంద్ర చారి తదితరులు పాల్గొని జానకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమం అనంతరం జానకి ఆలపించిన ఎన్నో చిరస్మరణీయ గీతాలను కళాకారులు ఆలపిస్తూ ఆమెకు సంగీత నివాళి అర్పించారు.

# దళితుల స్మశాన వాటికను కాపాడాలి



## ముత్తిరెడ్డిగూడెంలో ఆక్రమణలు తొలగించి రక్షణ గోడ నిర్మించాలి : తహశీల్దార్‌కు దళితుల వినతి

**భువనగిరి, జూలై 13 (జనంసాక్షి)**
భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో అన్యాక్రాంతానికి గురవుతున్న దళితుల (మాదిగ) స్మశాన వాటికను వెంటనే రక్షించాలని, ఆక్రమణలను తొలగించి అక్రమదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ దళితులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం భువనగిరి మండల తహశీల్దార్ జగన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కొండమడుగు సార్ నర్సింహ, కొండమడుగు రాములు మాట్లాడుతూ, గ్రామంలోని వందకు పైగా దళిత కుటుంబాలు గత రెండు శతాబ్దాలుగా సర్వే నంబర్ 285లోని భూమిని స్మశాన వాటికగా వినియోగిస్తున్నాయని తెలిపారు. 2001లో అప్పటి రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి 20 గుంటల భూమిని స్మశాన వాటికగా గుర్తించి హద్దురాళ్లు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.అయితే ప్రస్తుతం ఆ భూమిలో కొంత భాగం ఆక్రమణకు గురవుతోందని, స్మశానంలోని సమాధులను ధ్వంసం చేస్తూ భూమిని సాగులోకి తీసుకుంటున్నారని ఆరోపించారు. స్మశాన వాటిక ఆక్రమణ దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్య అని పేర్కొన్నారు. స్మశాన వాటికకు వెంటనే సర్వే నిర్వహించి హద్దులు నిర్ధారించాలని, ఆక్రమణలను తొలగించి రక్షణ గోడ లేదా ఫెన్సింగ్ నిర్మించాలని, శాశ్వత రహదారి, నీటి సౌకర్యం, దింపుడు గల్లం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దళితుల స్మశాన భూమిని ఆక్రమించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని కూడా కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు కొండమడుగు అశోక్‌తో పాటు కొండమడుగు చంద్రయ్య, పోశయ్య, రవి, సాయిలు, స్వామి, కుమార్, ప్రశాంత్, రామ నర్సింహ, కాసారం మల్లయ్య, వంటల స్వామి, పల్లెర్ల మల్లేశం, బూరుగు యాదగిరి, బోనగిరి బాలయ్య, గంధమల్ల బాలరాజు, పల్లెపాటి పాండు, కర్ణాకర్, కర్రె మధు, బుద్ధ విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20న సూర్యాపేటలో శ్రీజగన్నాథ రథయాత్ర

**సూర్యాపేట(జనంసాక్షి):**



ఈ నెల 20న సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే శ్రీజగన్నాథ రథయాత్ర మహోత్సవంలో సూర్యాపేట పట్టణ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.జిల్లా కేంద్రంలోని గీతా మందిరం, ఇస్కాన్ అబిడ్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 20న సూర్యాపేటలో నిర్వహించే శ్రీజగన్నాథ రథయాత్ర బ్రోచర్ ను సోమవారం ఆమె ఆవిష్కరించి మాట్లాడారు.గీతా మందిరం చైర్మన్ మీలా మహదేవ్ ఆధ్వర్యంలో గీతా మందిరం, ఇస్కాన్ అబిడ్స్ వారు సంయుక్తంగా నిర్వహించే రథయాత్ర గీతా మందిరం వద్ద ఈ నెల 20న మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమతుందని తెలిపారు.ఈ రథయాత్రలో భాగంగా ప్రముఖుల సందేశాలు, జగన్నాథ కథ, చప్పన్ భోగ్ దర్శనం, మహా హారతి కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పారు.సమైక్యతను, భక్తిని చాటి చెప్పే అద్భుతమైన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు.గీతా మందిరం వద్ద ప్రారంభమై పాత బస్టాండ్, పూల సెంటర్, పిఎస్ఆర్ సెంటర్, రాఘవ ప్లాజా, 60 ఫీట్ రోడ్, ఎన్ హెచ్ 65, కొత్త బస్టాండ్, శంకర్ విలాస్ సెంటర్ మీదుగా గీతా మందిరం వద్ద రథయాత్ర ముగిస్తుందని తెలిపారు.అనంతరం పబ్లిక్ క్లబ్ లో భక్తులకు మహాప్రసాదం అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడిపాటి కిరణ్, కక్కిరేణి చంద్రశేఖర్, కర్నాటి హేమర్, మొరిశెట్టి కోటేశ్వరరావు, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, అమృత రెడ్డి, నోముల బ్రహ్మం, ఇస్కాన్ ప్రతినిధులు సోనార్ గౌరంగదాస్, పుండరీక సక, ప్రేమ్ రాజ్ చైతన్య, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయాలి



## ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీని అమలు చేయాలి

## సీపీఎం మహాధర్నాను విజయవంతం చేయండి

## సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

**భువనగిరి, జూలై 13 (జనంసాక్షి)**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, ఈ నెల 15న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు.సోమవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం లో నిరుద్యోగ యువతతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన దశాబ్దాలు గడిచినా యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయకపోవడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ శాఖల్లో లక్షలాది ఖాళీలు ఉన్నప్పటికీ భర్తీ చేయడం లేదని ఆరోపించారు. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా నిరుద్యోగ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోలేదన్నారు. రాష్ట్రంలో సుమారు రెండు లక్షల ఖాళీ ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేసి భర్తీ చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మటూరి బాలరాజు, శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, డీవైఎఫ్ఐ టౌన్ కార్యదర్శి ఎం.డి. సలీం, అడ్డగూడూరు మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చుల కోసం సర్పంచ్ పెంటయ్య ఆర్థిక సహాయం..

**కనగల్లు, జూలై 13 (జనంసాక్షి)**



మండలంలోని కురంపల్లి గ్రామానికి చెందిన కావలి గణేష్-సునితల కూతురు కావలి దివ్య (7) గత నెల ఓ శుభకార్యాము లో ప్రమాదం జరిగి హైదరాబాదు లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. దివ్య వైద్య ఖర్చులకోసం స్థానిక సర్పంచ్ ఓర్సు పెంటయ్య 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని దివ్య తల్లిదండ్రులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెంటయ్య మాట్లాడుతూ దివ్య కు మెరుగైన వైద్యం అందించేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సహాయాన్ని పెంచేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అందుల వెంకటేశం, బురకల వెంకన్న తదితరులున్నారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి పత్రం

**యాదాద్రి, కరస్పాండెంట్ జూలై 13 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు మహమ్మద్ షానూర్ బాబా సోమవారం రోజున జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వర్కింగ్ జర్నలిస్ట్ ల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరిస్తానని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టీ జె ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపురాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు మొహమ్మద్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



## హుజూర్‌నగర్ బూత్-229లో ఎన్యూమరేషన్ ఫారాల ఆన్‌లైన్ నమోదు పూర్తి

**హుజూర్‌నగర్, జనంసాక్షి :**
పట్టణంలోని 11వ వార్డు, బూత్ నంబర్-229 పరిధిలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. మొత్తం 801 ఎన్యూమరేషన్ ఫారాల ఆన్‌లైన్ నమోదును బూత్ లెవల్ ఏజెంట్ కస్తాల దిల్ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో బూత్ లెవల్ ఆఫీసర్ గోవర్ధన, ఆర్ పి రాధ సహకరించారు. ఓటరు జాబితా సవరణను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేసేందుకు అధికారులు, పార్టీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని కస్తాల దిల్ పేర్కొన్నారు. ఓటర్ల వివరాల నమోదు, సవరణ, ధృవీకరణ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, 16 బూత్‌ల బిఎల్ఎ ల ఇంచార్జి కస్థాల సైదులు పాల్గొన్నారు.



## హుజూర్‌నగర్ 14వ వార్డు 231వ బూత్‌లో సర్ కార్యక్రమం

**హుజూర్‌నగర్, జనంసాక్షి:**
ఆర్డీవో శ్రీనివాసులు, ఎమ్మార్వో కవిత, ఎన్నికల అధికారి సుశీల ఆదేశాల మేరకు హుజూర్‌నగర్ మున్సిపాలిటీ 14వ వార్డు, 231వ బూత్‌లో సర్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, సవరణలకు సంబంధించిన ఫారాల స్వీకరణను 14వ వార్డు కౌన్సిలర్ దగ్గుపాటి కవితబాబురావు ఆధ్వర్యంలో చేపట్టారు. అంగన్వాడి టీచర్ ఇట్టిమల్ల రేణుక, ఆర్ పి ఇందిరాల నాగమణి సహకరించారు. గత మూడు రోజులుగా కౌన్సిలర్ నివాసం వద్ద ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి ప్రజల నుంచి ఫారాలు స్వీకరిస్తున్నారు. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని కౌన్సిలర్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలు నమోదు చేసుకోవాలని, అవసరమైన మార్పులు, చేర్పులు, సవరణలు చేసుకోవాలని దగ్గుపాటి కవితబాబురావు కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఫారం నింపడంలో సహాయం అందిస్తున్నామని, చివరి తేదీ వరకు ఈ సేవలు కొనసాగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు సభ్యుడు అలవాల ఉపేందర్, ఆర్డీవో ఆఫీస్ ఎన్నికల కంప్యూటర్ ఆపరేటర్ గోపి, కుడి తొట్టి ప్రశాంత్, భవాని, కోటయ్య, శివ, దగ్గుపాటి సూర్య రానా తదితరులు పాల్గొన్నారు.



## దూదేకుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా : ప్రొఫెసర్ కోదండరామ్ హామీ

### వినతిపత్రం సమర్పించిన జేఏసీ నాయకులు

**ఖమ్మం, (జనంసాక్షి) :**
దూదేకుల సామాజికవర్గ అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన సమస్యలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ప్రొఫెసర్ కోదండరామ్ హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో సోమవారం దూదేకుల జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సయ్యద్ బాషా, సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కోదండరామ్‌కు సమర్పించారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన దూదేకుల కులస్థుల కోసం తక్షణమే ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని జేఏసీ నాయకులు కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోకాపేటలో కేటాయించిన రెండెకరాల భూమితో పాటు, దానికి సంబంధించిన రూ.2 కోట్ల నిధులను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కోదండరామ్ సానుకూలంగా స్పందిస్తూ.. ఈ రెండు ముఖ్యమైన డిమాండ్లు సఫలీకృతమయ్యేలా ప్రభుత్వం తరపున చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. 2016 నుంచే జేఏసీ పోరాటం జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సయ్యద్ బాషా మాట్లాడుతూ.. జేఏసీ అధ్యక్షులు బాబు జాను, కమిటీ సభ్యురాలు సభిన తదితరులతో చర్చించిన తర్వాతే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ జేఏసీ ఇప్పటిది కాదని, 2016లో స్వర్గీయ గాలిబ్, ఫకీర్ సాబ్‌ల నేతృత్వంలో ఏర్పాటై నిరంతరం శ్రమిస్తోందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ కులాల అధ్యక్షులు బెల్లం దుర్గారావు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఖాదర్, మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ షకీనాబీ, ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫరీద్, గ్రేటర్ హైదరాబాద్ నాయకుడు హాజీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకుడు షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ఆరోగ్యానికి బోధిధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ చేయూత

**భూదాన్ పోచంపల్లి, జూలై 13 (జనం సాక్షి):**
ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా బోధిధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థోపెడిక్ స్పెషలిస్ట్ డాక్టర్ ఎం.ఎస్. విశ్వనాథ్, రాజరాజేశ్వరి నర్సింగ్ హోమ్ సౌజన్యంతో ఆదివారం పట్టణ కేంద్రంలో ఉచిత ఎముకల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పట్టణం, మండలానికి చెందిన సుమారు 200 మంది ప్రజలకు ఉచితంగా ఎముకల సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఈ సందర్భంగా బోధిధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సీత భాస్కర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం శిబిరానికి హాజరైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఫిజియోథెరపిస్టు డాక్టర్ ప్రదీప్ పాల్గొని ఎముకలు, కీళ్ల నొప్పులు, వ్యాయామం, ఫిజియోథెరపీపై రోగులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కడవేరు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చింతల రామకృష్ణ, సహాయ కార్యదర్శులు దోర్నాల బాలరత్నం, రణం రాజశేఖర్, కోశాధికారి కొండమడుగు మల్లేష్, సాంస్కృతిక కార్యదర్శి వనం వెంకటేష్, కార్యవర్గ సభ్యులు దోర్నాల బాలరాజు, బావండ్ల రాజు, వీడం విష్ణు, గౌరవ సలహాదారులు ఈపూరి ముత్యాలు, కర్నాటి బాలరాజు, సంఘం చంద్రయ్య, గౌరవ సభ్యులు వీడం రామనాథం, చింతకింది కిరణ్, కేమా విష్ణు, కృష్ణకుమార్, నాగరాజు, బిట్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## లారీ నిర్లక్ష్యం

## బైక్‌ను ఢీకొట్టడంతో యువకుడి దుర్మరణం

- పెద్దవూర మండలం తెప్పలమడుగు శివారులో విషాదం..
- ఒకరి మృతి, కేసు నమోదు చేసిన పోలీసులు

**పెద్దవూర, జూలై 13 (జనంసాక్షి)**
రోడ్డుపై వెళ్తున్న లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనాన్ని మలుపు తిప్పడంతో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషాదకర సంఘటన పెద్దవూర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దవూర మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన చెవుల నగేష్ (32, తండ్రి: శ్రీనయ్య) ఆదివారం (జూలై 12) మధ్యాహ్నం ఓ శుభకార్యానికి హాజరయ్యేందుకు తన మోటార్ సైకిల్‌పై పెద్దవూర వచ్చాడు. సాయంత్రం సుమారు 06:00 గంటల సమయంలో తిరిగి తన గ్రామానికి బైక్‌పై బయలుదేరాడు.

**ఓవర్‌టేక్ చేస్తుండగా ప్రమాదం**

సాయంత్రం 6:30 గంటల ప్రాంతంలో నగేష్ తెప్పలమడుగు గ్రామ శివారులోని 'అమ్మ రైస్ మిల్' సమీపానికి చేరుకున్నాడు. అదే సమయంలో పెద్దవూర వైపు నుండి హాలియా వైపు వెళ్తున్న లారీ (నెంబర్: ఒఖ 16-ఉఉ-1547) ని నగేష్ ఓవర్‌టేక్ చేయబోయాడు. అయితే, లారీ డ్రైవర్ ధనకొండ మణికంఠ ఏమాత్రం గమనించకుండా, తీవ్ర నిర్లక్ష్యంతో లారీని ఒక్కసారిగా కుడివైపునకు తిప్పాడు. దీంతో లారీ బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నగేష్ మోటార్ సైకిల్‌పై నుంచి కిందపడిపోగా, అతనికి తలకు తీవ్ర గాయాలయ్యాయి. రోడ్డుపై రక్తపు మడుగులో పడి ఉన్న నగేష్‌ను అదే గ్రామానికి చెందిన నవీన్ అనే వ్యక్తి గమనించి, వెంటనే 108 అంబులెన్స్ ద్వారా నాగార్జునసాగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి:**

ఆసుపత్రిలో అత్యవసర విభాగాన వైద్యులు చికిత్స అందిస్తున్నప్పటికీ, గాయాల తీవ్రత ఎక్కువగా ఉండడంతో నగేష్ ఆదివారం రాత్రి 7:30 గంటల సమయంలో మరణించాడు. మృతునికి భార్య చెవుల మాధవి, ఒక కుమారుడు ఉన్నారు. నగేష్ మరణంతో పెద్దగూడెం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఈ ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ ధనకొండ మణికంఠపై మృతుడి భార్య మాధవి పెద్దవూర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు పెద్దవూర ఎస్ఐ (రాఎ) జె. గోపాల్ రావు తెలిపారు.



# గర్జించిన ఉద్యోగులు




◆పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ ◆ఖమ్మంలో భారీ బైక్ ర్యాలీ
◆తరలివచ్చిన ఉద్యోగ, ఉపాధ్యాయులు ◆ఏకమైన సంఘాలు, నాయకులు..
◆ఖమ్మం ఉద్యోగుల ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనం: చంద్రకంటి శశిధర్

**ఖమ్మం, (జనంసాక్షి) :**
పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఉపాధ్యాయ, ఉద్యోగులు ముక్తకంఠంతో గర్జించారు. పాత పెన్షన్ అమలు చేయడమే ఏకైక లక్ష్యంగా జన జాగరణ యాత్ర ఖమ్మం చేరుకున్న సందర్భంలో టి ఎస్ సి పి ఎస్ ఈయు ఆధ్వర్యంలో ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నుంచి భారీ బైక్ ర్యాలీ జరిగింది. వేలాదిమంది ఉద్యోగ,ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఆకాంక్షను ప్రభుత్వానికి విన్నవించారు. జన జాగరణ యాత్రలో భాగంగా ఖమ్మంలో చేపట్టిన బైక్ ర్యాలీలో దివ్యాంగ, మహిళా ఉద్యోగులు వందలాదిగా పాల్గొన్నారు. పాత పెన్షన్ పునరుద్ధరించాల్సిన ఆవశ్యకత, ఓపీఎస్ కావాలనే ఆకాంక్షకు వీరి భాగస్వామ్యం అద్దం పడుతుంది. అనేక ఇబ్బందులకు ఓర్చి మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీలో పాల్గొనడం ఉద్యమానికి స్ఫూర్తి నింపింది.

**జనసంద్రంగా వైరా రోడ్డు..**
పాత పెన్షన్ కోసం ఉద్యోగ, ఉపాధ్యాయులు చేపట్టిన జన జాగరణ యాత్ర బైక్ ర్యాలీతో వైరా రోడ్డు పూర్తిగా వాహనాలతో నిండిపోయింది. ఉద్యోగ, ఉపాధ్యాయుల నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది.

**ఏకమైన సంఘాలు, నాయకులు..**
జన జాగరణ యాత్రలో సంఘాల కతీతంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు, ఆయా సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. జెండాలను ఎజెండాలను పక్కనపెట్టి పాత పెన్షన్ పునరుద్ధరించడం అనే ఏకైక లక్ష్యం కోసం అన్ని సంఘాలు ఏకమైయ్యాయి. రాబోవు కాలంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు ...ఐక్య కార్యాచరణే ఏకైక మార్గం అనుకుంటున్న తరుణంలో... ఉద్యోగ సంఘాలన్నీ ఒకతాటిపైకి రావటం శుభసూచకమని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు..**
కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పాత పెన్షన్ పునరుద్ధరించాలనే అంశాన్ని గుర్తు చేస్తూ... రాష్ట్రంలోని అందరు ఎమ్మెల్యేలను కలవడమే జన జాగరణ యాత్ర ఉద్దేశం. ఈ నేపథ్యంలో ఖమ్మంలో జరుగుతున్న యాత్రలో భాగంగా ఎమ్మెల్యేల కార్యాలయానికి చేరుకొని తమ విజ్ఞాపన పత్రాలను సమర్పించారు.

మా ప్రకటనకు కట్టుబడి ఉన్నాం: రాందాస్ నాయక్, ఎమ్మెల్యే వైరా
కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రతి అంశాన్ని అమలు చేసి తీరుతుందని ...అదే మార్గంలో పాత పెన్షన్ కూడా పునరుద్ధరిస్తామని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ స్పష్టం చేశారు. జన జాగరణ యాత్ర బృందం వైరా ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో కలిసి ఓ పి ఎస్ పునరుద్ధరించాల్సిన ఆవశ్యకతను వివరించి.. మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాన్ని గుర్తు చేశారు. అందుకు సంబంధించిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సానుకూలంగా స్పందించారు.

**మేనిఫెస్టో హామీని అమలు చేయాలి: గంగారపు స్థిత ప్రజ్ఞ**
ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే పాత పెన్షన్ పునరుద్ధరించాలని టిఎస్ సీపిఎస్ ఈయు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బైక్ ర్యాలీని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై పూర్తి నమ్మకం ఉందని, తమ ఆకాంక్షైన పాత పెన్షన్ అమలు చేస్తారని విశ్వాసంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఖమ్మం ఉద్యోగుల ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనం: చంద్రకంటి శశిధర్ పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం చేపట్టిన జన జాగరణ యాత్ర ఖమ్మంలో అత్యంత విజయవంతమైందని..ఈ పోరాటం రాష్ట్రమంతటికీ దిక్సూచిగా నిలిచిందని టీఎస్ సిపిఎస్ ఈయు జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ అభిప్రాయపడ్డారు. పాత పెన్షన్ ఆకాంక్ష ఉద్యోగుల్లో అత్యంత బలంగా ఉందని ఆయన అన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో సిపిఎస్ రద్దు అంశాన్ని ప్రకటించిన నేపథ్యంలో ఉద్యోగులు ఆశావాద దృక్పథంతో ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పాత పెన్షన్ పునరుద్ధరించే దిశగా అడుగులు వేయాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సిపిఎస్ ఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, రాష్ట్ర కార్యదర్శులు మోబీన్ అహ్మద్, రాగి సురేష్, లక్ష్మణాచారి జిల్లా కోశాధికారి గుగులోత్ మోహన్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ఎమ్. శ్వేత, నాగమణి,జిల్లా సిపిఎస్ నాయకులు బంగారయ్య, క్రాంతి, రాజశేఖర్, శ్రీకాంత్, సుభాన్,కె. సంపత్, టి. సాయి కృష్ణ లతోపాటు మద్దతిచ్చిన వారిలో యుటిఎఫ్ జిల్లా బాధ్యులు పారుపల్లి నాగేశ్వరరావు, టిపిటిఎఫ్ రాష్ట్ర, జిల్లా బాధ్యులు ఎస్ విజయ్, వెంగళరావు, మల్లయ్య, జ్యూడిషల్ విభాగం జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, జిపిఒ ల రాష్ట్ర అధ్యక్షుడు నాగుల్ మీరా,డిజేబుల్డ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర బాధ్యులు శ్రీనివాస్, ఎస్ టి యు జిల్లా బాధ్యులు వెంకటేశ్వర్లు, తపస్ జిల్లా అధ్యక్షుడు గంద్ర వెంకటరమణారెడ్డి భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చలేకనే మంత్రుల పర్యటన రద్దు

◆ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి



**పినపాక, జూలై 13(జనం సాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన రద్దు చేసుకున్నారని బీఆర్ఎస్ పినపాక మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి ఆరోపించారు. సోమవారం పినపాక మండలం ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన సీతారామ ప్రాజెక్టు పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 31 నెలలు గడిచినా ముందుకు తీసుకెళ్లలేదన్నారు. పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపు మేరకు సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ఎన్నికల హామీలను అమలు చేయాలని వినతిపత్రం అందజేయాలని నిర్ణయించగా, బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. రైతులకు యాప్ విధానాన్ని రద్దు చేసి నేరుగా ఎరువులు అందించాలని, సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును హౌస్ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, సీనియర్ నాయకులు దాట్ల వాసుబాబు, సహకార సంఘ చైర్మన్ రవివర్మ, పోలిశెట్టి సత్తిబాబు, కొండేరు రాము, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, కాయం శేఖర్, రాయల బాబు తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## గంజాయి పట్టివేత

**భద్రాచలం జూలై 13 (జనంసాక్షి)**
భద్రాచలం కూనవరం రోడ్డులో ఇసుక రీచ్ వద్ద సోమవారం ఎక్సైజు ఎన్‌ఫోర్సుమెంటు అధికారులు రెండు ద్విచక్ర వాహనాలలో తరలిస్తున్న రూ.9.05 లక్షలు విలువ చేసే 13.900 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఎక్సైజు ఎనఫోర్సుమెంటు ఎస్సై సీహెచ్ శ్రీహరిరావు, సిబ్బంది కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న కేటీఎం 390 డ్యూక్ వాహనంను ఆపి తనిఖీ చేయగా 6.900 కేజీల ఎండు గంజాయి లభ్యం కావడంతో వాహనంపై గంజాయిని తరలిస్తున్న ఒడిశాలోని మల్కనగిరికి చెందిన సుశాంకర్ బిశ్వాస్, ప్రసంజీత్ చింతప్రతలను అరెస్టు చేశారు. అలాగే మరో రాయల్ ఎన్‌ఫీల్డ్ వాహనంను తనిఖీ చేయగా ఏడు కేజీల గంజాయి లభ్యమైంది దీంతో మల్కనగిరికి చెందిన రోహిత్ గౌడ్, ఆలోక్ టెహరాలను అరెస్టు చేసి స్థానిక ఎక్సైజు పోలీసులకు అప్పగించారు. వీరు గంజాయిని మల్కనగిరి నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్, కానిస్టేబుల్స్ పి. రాజు, వెంకన్న, ప్రసన్నకుమార్, తిరుపతి, ఉపేందర్ లు పాల్గొన్నారు.

## జీఓ ఎంఎస్ నెం.6 అమలు చేయాలని ఐటీసీ యాజమాన్యానికి వినతి

◆ కాంట్రాక్ట్, బదిలీ కార్మికులకు కొత్త కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్



**బూర్గంపహాడ్ జూలై 13 (జనంసాక్షి)** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ ఎంఎస్ నెం.6 ప్రకారం కాంట్రాక్ట్, బదిలీ కార్మికులకు నూతన కనీస వేతనాలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ ఐటీసీ పీఎస్‌పీడీ హెచ్‌ఆర్ శ్యామ్ కిరణ్ కు ఐఎన్‌టీయూసీ మిత్రపక్షాల నాయకులు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది మే 30న జీఓ ఎంఎస్ నెం.6ను జారీ చేసి, వేతనాల చట్టం?2019 నిబంధనల మేరకు నూతన కనీస వేతనాలను జూన్ 1 నుంచి అమల్లోకి తీసుకువచ్చిందని తెలిపారు. ఈ ఉత్తర్వులను ఐటీసీ యాజమాన్యం తక్షణమే అమలు చేసి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన కొత్త కనీస వేతనాలను జూన్ 1, 2026 నుంచే అమలు చేయడంతో పాటు, అదే తేదీ నుంచి చెల్లించాల్సిన వేతన బకాయిలను ఎలాంటి కోతలు లేకుండా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే భవిష్యత్తులో ప్రభుత్వం ప్రకటించే కరవు భత్యం (వీడీఏ)తో పాటు ఇతర చట్టబద్ధమైన వేతన సవరణలను ప్రకటించిన తేదీ నుంచే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పాత వేతన నోటిఫికేషన్లు రద్దు అయిన నేపథ్యంలో ప్రభుత్వం కల్పించిన నూతన వేతన ప్రయోజనాలను ఐటీసీ పీఎస్‌పీడీ భద్రాచలం యూనిట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, బదిలీ కార్మికులందరికీ వెంటనే వర్తింపజేయాలని నాయకులు కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల బోర్డు సభ్యుడు యారం పిచ్చిరెడ్డి, ఐఎన్‌టీయూసీ మిత్రపక్షాల ఉపాధ్యక్షుడు గంజి వీరభద్రరావు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

# సీనియర్ న్యాయవాది కె. విద్యాసాగర్‌కు ఘన నివాళి

- భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాప సభ..
- పాల్గొన్న జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివ నాయక్..



**భద్రాచలం జూలై 13 (జనంసాక్షి) :** భద్రాచలం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది కె. విద్యాసాగర్ మృతికి భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివ నాయక్ హాజరై దివంగత విద్యాసాగర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన పవిత్ర స్మృతికి గుర్తుగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ, కె. విద్యాసాగర్ న్యాయవాద వృత్తిలో నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. బార్ అసోసియేషన్ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, యువ న్యాయవాదులకు ఆదర్శప్రాయమైన వ్యక్తిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన మరణం భద్రాచలం బార్ అసోసియేషన్‌కే కాకుండా యావత్ న్యాయవాద సమాజానికి తీరని లోటని సభలో పాల్గొన్న న్యాయవాదులు అభిప్రాయపడ్డారు. దివంగత విద్యాసాగర్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తూ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్, ఉపాధ్యక్షుడు సున్నం రమేష్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, జాయింట్ సెక్రటరీ తాత లలిత, కోశాధికారి దన్నన రాము, లేడీ ప్రతినిధి తరుణి, సీనియర్ న్యాయవాదులు ఎం.వి. రామారావు, మాజీ అధ్యక్షులు కోట దేవదానం, ఆర్. కృష్ణకుమారి, పలివేల నరసింహారావు, నందూరి శ్రీనివాసరావు, కె. శ్రీమన్నారాయణతో పాటు పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భద్రాచలం ఏరియా ఆసుపత్రి సమస్యలపై 15న బీఆర్ఎస్ రణభేరి నిరసన దీక్ష..



**భద్రాచలం జూలై 13 (జనంసాక్షి)**

భద్రాచలం ఏరియా ఆసుపత్రి సమస్యలపై 15న బీఆర్ఎస్ రణభేరి నిరసన దీక్ష నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. మూడు రాష్ట్రాల సరిహద్దు ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది కొరత కారణంగా రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. ఏరియా ఆసుపత్రిలో అన్ని విభాగాలకు సంబంధించిన వైద్యుల పోస్టులు, నర్సింగ్ సిబ్బంది ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15వ తేదీ (బుధవారం) ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఎదుట "బీఆర్ఎస్ రణభేరి" పేరుతో నిరసన దీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఆసుపత్రి సమస్యల పరిష్కారం, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన దీక్షను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## సారపాక లో గుంతల మయమైన రహదారి

◆ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత ◆ చుక్కపల్లి బాలాజీ



**బూర్గంపహాడ్ జూలై 13 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని రామభద్ర ఐటీఐ కళాశాల నుంచి గాంధీనగర్ కాలనీకి వెళ్లే ప్రధాన 30 అడుగుల రహదారిని తక్షణమే పునర్నిర్మించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయంలో భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యుడు చుక్కపల్లి బాలాజీ సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామభద్ర ఐటీఐ కళాశాల నుంచి గాంధీనగర్ కాలనీ వరకు ఉన్న రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారిందని తెలిపారు. దీంతో ప్రతిరోజూ విద్యార్థులు, ఉద్యోగులు, వాహనదారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అత్యవసర సేవల వాహనాల రాకపోకలకు కూడా తీవ్ర అంతరాయం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో రహదారిపై నీరు నిలిచి ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందని, పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించలేదని చెప్పారు. వెంటనే అధికారులు రహదారిని పరిశీలించి నూతన రహదారి నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**మధిర, జూలై 13 (జనంసాక్షి):** మధిర పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మధిర మండలానికి చెందిన దెందుకూరు, సిరిపురం, చిలుకూరు, మహాదేవపురం, నిదానపురం, రాయపట్నం, ఖమ్మం పాడు గ్రామాల లబ్ధిదారులకు మొత్తం రూ.15 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్× పంపిణీ చేశారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తెలంగాణ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి అలాగే తమ సమస్యలను పరిష్కరించడంలో సహకరించిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుంప వెంకటేశ్వర రెడ్డి, మువ్వ వెంకయ్య బాబు, రావిరాల సత్యనారాయణ, ఆదూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే దేశ అభివృద్ధికి పునాది

### మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత





**మధిర, జూలై 13 (జనంసాక్షి):** పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మధిర పట్టణంలోని టీవీఎం స్కూల్, ఇల్లందులపాడులో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత,వైద్య సిబ్బందితో కలిసి విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను (ఆల్బెండజోల్) స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ,పిల్లల ఎదుగుదలకు,వారి శారీరక,మానసిక వికాసానికి నులిపురుగుల నివారణ ఎంతో అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో దెందుకూరు పిహెచ్సి వైద్యులు డాక్టర్ పృథ్వి నాయక్, ఆరోగ్య శాఖ సిబ్బంది,ఉపాధ్యాయులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సామినేని రామనాథం, సూర్యదేవర కోటేశ్వరరావు,కౌన్సిలర్ నకిరికంటి రాజేశ్వరి,చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

◆ వాసవీ క్లబ్స్ జిల్లా కేబినెట్ సమావేశంలో పిలుపు
◆ చారుగుళ్ల శ్రీనివాస్



**భద్రాచలం జూలై 13 (జనంసాక్షి)** సేవా కార్యక్రమాల్లో ముందుండాలని వాసవీ క్లబ్స్ జిల్లా కేబినెట్ సమావేశంలో జిల్లా గవర్నర్ చారుగుళ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ వాసవీ క్లబ్స్ జిల్లా వి?106ఎ ద్వితీయ కేబినెట్ సమావేశం ఆదివారం భద్రాచలంలోని ఐస్ మ్యాజిక్ ఫంక్షన్ హాలులో ఘనంగా జరిగింది. జిల్లా గవర్నర్ చారుగుళ్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి అంతర్జాతీయ వాసవీ క్లబ్స్ పరిపాలన కార్యదర్శి దర్శి శ్రీనివాస్ గుప్తా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలోని వివిధ క్లబ్స్ చేపట్టిన సేవా కార్యక్రమాలు, సంస్థ ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించిన డాన్ టు డస్క్ సేవా కార్యక్రమాల వివరాలను పరిశీలించి, విశేషంగా కృషి చేసిన క్లబ్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, ప్రాంతీయ చైర్మన్లు, మండల చైర్మన్లను అభినందించారు. ఈ సందర్భంగా దర్శి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ సభ్యులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, సమాజ సేవకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. జిల్లా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి, రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా నిలిపేందుకు ప్రతి సభ్యుడు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో వాసవీ గవర్నింగ్ బోర్డు సభ్యులు జజ్జూరి శ్రీనివాస్, పులికొండ శ్రీనివాస్, జిల్లా కేబినెట్ ప్రధాన కార్యదర్శి (పరిపాలన) చింతల వినోద్ కుమార్, జిల్లా కేబినెట్ ప్రధాన కార్యదర్శి (సేవలు) రేపాక ధనుంజయ రాజా మనోహర్‌తో పాటు కార్యవర్గ సభ్యులు, సమన్వయకర్తలు, జిల్లా అధికారులు, వివిధ క్లబ్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, సీనియర్ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తి చాటిన దాతృత్వం.. శివాలయంలో అన్నదాన సేవ

### మర్రిగూడెం దంపతులు మిరియాల కృష్ణ-సీతమ్మ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**అన్నపురెడ్డిపల్లి, జూలై 13 ( జనంసాక్షి )** దైవసేవే మానవసేవ అనే సంకల్పంతో మర్రిగూడెం గ్రామానికి చెందిన మిరియాల కృష్ణ, సీతమ్మ దంపతులు అన్నపురెడ్డిపల్లి శివాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రత్యేక పూజల అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రేమతో అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు, భక్తులు దంపతుల సేవాభావాన్ని అభినందిస్తూ, ఇటువంటి దాతృత్వ కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, యువకులు స్వచ్ఛందంగా పాల్గొని సేవలందించారు. కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య సాదాసీదాగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది.



జనంసాక్షి

# రోడ్లపై కేజ్ వీల్స్ ట్రాక్టర్లు నడిపితే కఠిన చర్యలు: పోలీస్ కమిషనర్

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 13 ( జనంసాక్షి)**
రోడ్లపై కేజ్ వీల్స్ అమర్చిన ట్రాక్టర్లను నడపడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ప్రజల కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి గ్రామాల వరకు మెరుగైన రహదారులను నిర్మిస్తోందని, కాబట్టి వాటిని సురక్షితంగా ఉంచడం, రోడ్డు దెబ్బతినకుండా చూసుకోవడం అందరి బాధ్యతని అన్నారు. వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్లకు కేజ్ వీల్స్ అమర్చడం సాధారణమే అయినప్పటికీ,పొలాల వద్ద పనులు ముగిసిన తర్వాత కేజ్ వీల్స్ తొలగించిసాధారణ టైర్లు వేసుకోవాలి. లేదా రోడ్లకు నష్టం జరగకుండా ప్రత్యామ్నాయాలు వాడాలన్నారు. వ్యవసాయ పనులకు ఉపయగించే కేజ్ వీల్స్ ట్రాక్టర్లు నిబంధనలకు విరుద్ధంగా సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామ శివారులో కాకర్లపల్లి నుండి రుద్రాక్షపల్లి మధ్య గల ఆర్ అండ్ బి రోడ్డులో రోడ్లపై కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లు నడుపుతున్నారని, వాటితోనే రోడ్లు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్లకు, యజమానులైన సారా కృష్ణ, పమ్మి కృష్ణయ్య, గుత్తి ముత్యాలరావు, బోసి కొర్రాజులు పై సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగిందన్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, రైతులు, ట్రాక్టర్ యజమానులు నిబంధనలు పాటించి సహకరించాలని కోరారు. ఎవరైనాని బంధనలు ఉల్లంఘిస్తున్నట్లు గుర్తించినా లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే డయల్ ?100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా ట్రాక్టర్ డ్రైవర్లకు, యజమానులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలాని పోలీస్ అధికారులకు ఆదేశించారు.





## జిల్లా ప్రధాన న్యాయమూర్తికి అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం కార్పొరేషన్ , జూలై 13 (జనంసాక్షి)**
ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన ఏం నాగరాజును కోర్టు ప్రాంగణంలో ఈరోజు జిల్లా కలెక్టర్ దివాకర మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్క ఇచ్చి అభినందనలు తెలియజేశారు.



## ఏకలవ్య లో జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం ప్రారంభించిన సర్పంచ్ కొరస ఆదిలక్ష్మి

**ములకలపల్లి జులై 14 జనంసాక్షి :**
జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా మూకమామిడి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో నులిపురుగు నివారణ కొరకు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మూకమామిడి సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. పాఠశాలలోని విద్యార్థులందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా పిల్లల భవిష్యత్తు ఆరోగ్యాన్ని ఉద్దేశించి ఈ కార్యక్రమం చేపట్టాం అని నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, బలహీనత, చదువుపై శ్రద్ధ తగ్గుతుంది. కాబట్టి ప్రతి విద్యార్థి తప్పనిసరిగా మాత్ర వేసుకోవాలి అని అన్నారు. అనంతరం జ్వరంతో ఉన్న విద్యార్థులను పరామర్శించి,బలహీనంగా ఉన్న విద్యార్థులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని పాఠశాల సిబ్బందికి తెలిపారు.ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అన్ని తరగతుల విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మూకమామిడి ఆరోగ్య సెంటర్ సిహెచ్ఓ పూజ ప్రసన్న, ఏఎన్ఎం అనిత, ఆశ వర్కర్లు బచ్చల పద్మ,కణితి జయ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఖమ్మం కవులకు అంతర్జాతీయ మహాసభ లలో సత్కారం

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 13 (జనంసాక్షి)**
మండలి వేంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా 3 వ అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల మహాసభలు, కేబీఎన్ కళాశాల కొత్తపేటఆవరణలో ప్రముఖ రచయిత్రి యద్దనపూడి సులోచనారాణి సభా ప్రాంగణమునందు మహాసభలలో మూడవ వేదిక అయినటువంటి ఇల్లందుల సరస్వతీ దేవి సభా వేదికపై రెండు రోజులపాటు నిర్వహించిన కవి సమ్మేళనములకు కన్వీనర్ గా వ్యవహరించిన లెనిన్ శ్రీనివాస్ మరియు సమన్వయకర్తలుగా సహకరించిన ఎడవల్లి శైలజ తిరునగరి శ్రీనివాస్ లకు సమాపన సభలో పద్మభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో ఆచార్య కె ఆర్ రజనీ వయసు చాన్సులర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం శ్రీకాకుళం డాక్టర్ రాయపాటి శైలజ చైర్మన్ ఆంధ్ర ప్రదేశ్ మహిళా కమిషనర్ బోడపాటి తేజస్విని ఆంధ్ర ప్రదేశ్ సృజనాత్మక మరియు సంస్కృతి సమితి తేళ్ల అరుణ నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షురాలు సభల నిర్వహణ కమిటీ సభ్యురాలు కరెడ్ల సుశీల డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ డాక్టర్ గుత్తికొండ సుబ్బారావు డాక్టర్ జివి పూర్ణచంద్ డాక్టర్ వి.నారాయణరావు తదితర ప్రముఖుల చేతుల మీదుగా సాహిత్య సేవలు అందిస్తున్న లెనిన్ శ్రీనివాస్ ను ప్రశంసిస్తూ ఘనంగా సన్మానించడం జరిగినది ఈ సందర్భంగా లెనిన్ శ్రీనివాస్ కు సమన్వయ కమిటీలో బాధ్యతలు నిర్వహించిన ఎడవల్లి శైలజ తిరునగరి శ్రీనివాస్ లను కూడా సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా సాహితీ ప్రముఖులు వీరిని అభినందించారు.



## కవి బుక్కా సత్యనారాయణకు ప్రశంసా పత్రం

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 13 (జనంసాక్షి)**
ప్రముఖ కవి ,రచయిత, నంది అవార్డు గ్రహీత, డాక్టర్ బుక్కా సత్యనారాయణకు యుద్దనపూడి సులోచనారాణి సభా ప్రాంగణం లో జరిగిన మూడవ అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల మహాసభలలో మూడవ సభాస్థలి సమన్వయకర్తగా కార్యనిర్వాహక కమిటీలో ప్రధాన బాధ్యత తీసుకొని కవి సమ్మేళనాలు చక్కగా జరిపినందుకుగాను వీరికి తెలుగు సాహిత్య సేవలో నిరంతర అంకితభావంతో పనిచేస్తున్న ప్రముఖ కవి బి. సత్యనారాయణను ప్రశంసిస్తూ ,ఈ ప్రశంసా పత్రాన్ని సగర్వంగా, సమున్నతంగా, ఈ మహాసభల ప్రధాన కార్యనిర్వాక సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, గుత్తికొండ సుబ్బారావు, డాక్టర్, జి .వి. పూర్ణచందు చేతుల మీదుగా అందజేశారు.
ఈ పురస్కారాన్ని అందుకున్నందుకు గాను తెలుగు రాష్ట్రాల, కవులు, రచయితలు, ఖమ్మం ప్రజాసంఘాల నాయకులు, సత్యనారాయణకు అభినందనలు తెలియజేశారు.

## చంద్రుగొండ సాదా బైనమా పట్టాలకు త్వరితగతిన పరిష్కారం చూపాలి

### ప్రజావాణిలో ఆర్డీవోకు భారతీయ గోర్ బంజారా జిల్లా ప్రధాన కార్యదర్శి బోడా రవినాయక్ వినతి

**చంద్రుగొండ, జూలై 13 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భారతీయ గోర్ బంజారా జిల్లా ప్రధాన కార్యదర్శి బోడా రవినాయక్ జిల్లా రెవెన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రుగొండ మండలంలోని ఏజెన్సీ ప్రాంతాల్లోని అనేక మంది రైతులు, గిరిజనులు సాదా బైనమా పట్టాలు జారీ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పట్టాలు లేకపోవడంతో బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు పొందలేకపోతున్నారని, రుణమాఫీతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు కూడా అందడం లేదని పేర్కొన్నారు.మాన్యువల్ విధానంలో ఉన్న భూ రికార్డులకు త్వరితగతిన పరిష్కారం చూపి, అర్హులైన వారికి సాదా బైనమా పట్టాలు మంజూరు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారుల ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు పాల్గొని సాదా బైనమా పట్టాల సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.



## లీకవుతున్న భగీరథ పైప్‌లైన్

### రెండు గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచింది

**గుర్రంపోడు, జూలై 13 (జనంసాక్షి):**
జూనుతుల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద మిషన్ భగీరథ పైప్‌లైన్ దెబ్బతినడంతో నల్లవారికుంట, కాసారం గ్రామాలకు గత మూడు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ శాఖ పనుల సమయంలో సమన్వయ లోపం వల్ల పైప్‌లైన్‌పై బండరాయి పడటంతో ఈ ఘటన జరిగిందని మిషన్ భగీరథ మండల సూపర్‌వైజర్ పోలేని సత్తయ్య తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందన లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. దెబ్బతిన్న పైప్‌లైన్‌కు తక్షణమే మరమ్మతులు చేపట్టి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

